www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
01 ఆగస్టు 2023
సంపుటి:1 సంచిక:282

# విశాల భారతి
తెలుగు దినపత్రిక

## ఆమె అందాన్ని చూసే ఎంపీని చేశారు



- ఎంపీ ప్రియాంక చతుర్వేదిపై శివసేన ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** శివసేన (శిందే వర్గం)లోని ఎమ్మెల్యే సంజయ్ శీర్సత్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. శివసేన (ఉద్ధవ్ థాక్రే వర్గం) ఎంపీ ప్రియాంకా చతుర్వేదిపై కాంట్రవర్సియల్ కామెంట్స్ చేశారు. ఆమె అందం చూసే అధిత్య ఠాక్రే ఆమెను రాజ్యసభకు ఎంపిక చేశారంటూ మాట్లాడారు. ఈ కామెంట్స్ కాంట్రవర్సీగా మారాయి. పలు పార్టీల నేత సంజయ్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈస్థాయిలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో సంజయ్ వ్యాఖ్యలు రాజకీయంగా

..మిగతా 2 లో

## మణిపూర్ ఘటనపై పోలీస్ దర్యాప్తా?

**- సుప్రీంకోర్టు ఆగ్రహం**

విశాలభారతి, నేషనల్ బ్యూరో: మణిపూర్ అల్లర్లు, ఇద్దరు మహిళలను వివస్త్రలుగా చేసి అత్యాచారం చేసిన ఘటనలపై సోమవారం సుప్రీంకోర్టులో వాదోపవాదాలు జరిగాయి. ఈ ఘటనలపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధిత మహిళలను సాయుధ మూకలకు అప్పగించిన పోలీసులు ఈ కేసు దర్యాప్తు చేయడం సరికాదని చెప్పింది. సమగ్ర విచారణకోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తామంది. అందులో మహిళా జడ్జితోపాటు పలువురు న్యాయ నిపుణులు సభ్యులుగా ఉంటారని పేర్కొంది. కేసు విచారణను రేపటికి వాయిదా వేసింది.

**ఎఫ్ఐఆర్ కు 14రోజులా..?**

మణిపూర్ లో మహిళలపై అత్యాచారం జరిగిన ఘటనలో పోలీసులు ఎఫ్ఐఆర్ దాఖలు చేయడానికి 14రోజులు సమయం తీసుకోవడాన్ని కూడా సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఈ ఘటనలో రాష్ట్ర పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ మండిపడింది. ఈ ఘటన మే 4న జరిగితే.. మే 18వరకు ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించింది. అంతవరకు పోలీసులు ఏం చేశారని

..మిగతా 2 లో








# ఆర్టీసీ విలీనం

## తెలంగాణ సర్కారు గుడ్ న్యూస్

- ప్రభుత్వ ఉద్యోగులుగా 43,373 మంది..
- విధివిధానాల కోసం సబ్ కమిటీ..
- భారీగా మెట్రో విస్తరణ
- వర్షాల తక్షణ సాయం కింద రూ.500 కోట్లు
- రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

**విశాలభారతి, హైదరాబాద్:**

ఇవాళ జరిగిన రాష్ట్ర కేబినెట్ లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆర్టీసీని రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం చేశారు. మొత్తం 43,373 మంది ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించనున్నారు. ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఓ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ నిర్ణయం తీసుకుంది. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో 43,373 మంది ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్నారు. దీనికి సంబంధించి విధివిధానాలు, నిబంధనలు రూపొందించేందుకు అధికారులతో కూడిన ఒక సబ్‌కమిటీని ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ చెప్పారు.

**తక్షణ సాయం కింద రూ.500 కోట్లు**

'ఈ నెల 18 నుంచి 28 వరకు రాష్ట్రంలో పెద్దఎత్తున వర్షాలు కురిశాయి. వర్షాలు, వరదల వల్ల జనజీవనం అస్తవ్యస్తమైంది. పది జిల్లాల్లో భారీ వర్షాల వల్ల రైతులు, ప్రజలకు తలెత్తిన తీవ్ర నష్టంపై కేబినెట్‌లో చర్చించాం. తక్షణ సాయం కింద రూ.500 కోట్లు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నాం'' అని మంత్రి కేటీఆర్ వెల్లడించారు. మామునూరు ఎయిర్ పోర్టుకు 253 ఎకరాల భూమిని కేటాయించారు. హకీమ్ పేట ఎయిర్ పోర్ట్ ని పౌర సేవలకు వాడాలని కోరుతూ కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

**ప్యాట్నీ నుంచి కండ్లకోయ దాకా డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ :**

'హైదరాబాద్ మెట్రో రైల్‌ను విస్తరిస్తున్నాం. విస్తృతమైన చర్చల తర్వాత రాబోయే మూడు నాలుగేళ్లలో నిర్దేశిత ప్రతిపాదనలతో చాలా పెద్ద ఎత్తున మెట్రోను విస్తరించాలని

..మిగతా 2 లో

**కేంద్రం సహకరిస్తుందని ఆశిస్తున్నాం :**

'నాలుగైదేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ పురపాలకశాఖను ఆదేశించారు. వీటిపై పూర్తిస్థాయి ప్రతిపాదనలు సిద్ధం చేసి, వెంటనే ప్రభుత్వానికి అందజేయాలని సీఎం కేసీఆర్ మెట్రో రైల్ అథారిటీ, మున్సిపల్ శాఖను ఆదేశించారు. హైదరాబాద్ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రజా రవాణాను భారత్‌లోనే అత్యద్భుతంగా తీర్చిదిద్దాలని సీఎం కేసీఆర్ సంకల్పం మేరకు పెద్ద ప్రాజెక్టును తీసుకోబోతున్నాం. కేంద్రం ప్రభుత్వం సైతం సహకరిస్తుందని ఆశిస్తున్నాం. సహాయం చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి చేస్తుంది. ఇప్పటికి కేంద్రం 2024 తర్వాత సంకీర్ణ ప్రభుత్వం వస్తుంది. అందులో బీఆర్ఎస్ కీలక పాత్ర ఉంటుందన్నారు



**మెట్రో విస్తరణ..**

హైదరాబాద్ మెట్రోను విస్తరించనున్నారు. 'రాయదుర్గం - విమానాశ్రయం వరకు మెట్రో రైలు టెండర్ ప్రక్రియ జరుగుతోంది. ఇస్నాపూర్ నుంచి మియాపూర్ వరకు మెట్రో విస్తరణకు నిర్ణయం తీసుకున్నాం. మియాపూర్ నుంచి లక్డీకపూల్ వరకు, ఎల్బీనగర్ నుంచి పెద్ద అంబర్‌పేట వరకు, ఉప్పల్ నుంచి బీబీ నగర్, ఈసీఐఎల్ వరకు మెట్రో విస్తరణకు కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామని మంత్రి కేటీఆర్ తెలిపారు.

## నేడు మహారాష్ట్రకు సీఎం కేసీఆర్..

### అన్నా భావ్ సాఠే జయంతి వేడుకల్లో పాల్గొననున్న ముఖ్యమంత్రి

**విశాలభారతి, హైదరాబాద్:**

తెలంగాణ సీఎం కేసీఆర్ రేపు (ఆగస్ట్1) మహారాష్ట్రలో పర్యటించబోతున్నారు. రేపు ఉదయం 10.30 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి 11.15 గంటలకు కొల్హాపూర్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి సాంగ్లీ జిల్లా వాటేగావ్ తాలూకా కేంద్రానికి రోడ్డు మార్గాన వెళ్తారు సీఎం కేసీఆర్. దళిత నేత అన్నా భావ్ సాఠే జయంతి ఉత్సవాల్లో పాల్గొంటారు. 12.45 గంటలకు

..మిగతా 2 లో





### నిరూపిస్తే రాజకీయాల నుంచి

## వైదొలుగుతా

**- నితిన్ గడ్కరీ సంచలన వ్యాఖ్యలు**

**విశాలభారతి స్టేట్ బ్యూరో:** కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎవరైనా తాను ఒక్క రూపాయి కమీషన్ తీసుకున్నట్లు నిరూపిస్తే.. రాజకీయాల నుంచి వైదొలుగుతానని సవాల్ విసిరారు. ముంబయిలో ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇతరుల నుంచి కమీషన్ తీసుకోవాల్సిన అవసరం తనకు లేదని, యూట్యూబ్ ఛానెల్ నుంచే నెలకు రూ.3 లక్షల ఆదాయం వస్తుందని తెలిపారు. 'దేశంలో ఏ ఒక్కరైనా నితిన్ గడ్కరీకి ఒక్క రూపాయి కమీషన్ ఇచ్చినట్లు నిరూపిస్తే.. నేను రాజకీయాల నుంచి వైదొలుగుతా. రాజకీయాలంటే డబ్బులు సంపాదించే వ్యాపారం కాదు. నాకు ఎవరి నుంచి కమీషన్ తీసుకోవాల్సిన అవసరంలేదు. నేను హిందీ, మరాఠీ, ఇంగ్లీష్‌లో చేసిన ప్రసంగాలను యూట్యూబ్‌లో చాలా మంది చూస్తారు. అమెరికాలో ఎక్కువ మంది నా ప్రసంగాలను చూస్తారు. నా యూట్యూబ్ ఛానెల్ నుంచే నెలకు రూ.3 లక్షల ఆదాయం

..మిగతా 2 లో



### మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు

## బిగ్ షాక్?

### ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని నాంపల్లి కోర్టు ఆదేశం

### అఫిడవిట్ ట్యాంపరింగ్ చేశారని గతంలో ఫిర్యాదు

**హైదరాబాద్,విశాలభారతి:** మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన మీద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది. తెలంగాణ మంత్రి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే వి శ్రీనివాస్ గౌడ్‌పైన కేసు నమోదు చేయాలని నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు పోలీసులను ఆదేశించింది. ఆయనకు వ్యతిరేకంగా రాఘవేందర్ రాజు అనే వ్యక్తి కోర్టులో పిటిషన్ వేశారు. వి శ్రీనివాస్ గౌడ్ మహబూబ్ నగర్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి, తన అఫిడవిట్ ను ట్యాంపరింగ్ చేశారని రాఘవేందర్ రాజు ఈ పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ వ్యవహారంలోనే మంత్రిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది. మంత్రితోపాటు నలుగురు ఐఏఎస్ అధికారులపైన కూడా కేసులు నమోదు చేయాలని తెలిపింది. వీరిలో ఎన్నికల కమిషన్ కు సంబంధించి రాష్ట్ర, కేంద్ర అధికారులు కూడా ఉన్నారు. అయితే, రాఘవేందర్ రాజు దాఖలు చేసిన పిటిషన్ ని కొట్టి వేయాలని కోరుతూ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గతంలో హైకోర్టును, ఏకంగా సుప్రీం కోర్టును కూడా ఆశ్రయించారు. అయితే, నాంపల్లి కోర్టులో ఉన్న ఆ కేసు పూర్వాపరాలు తెలియకుండా, పిటిషన్ ను పరిశీలించకుండా తాము ఏ నిర్ణయమూ తీసుకోలేమని సుప్రీంకోర్టు అప్పుడు స్పష్టం చేసింది.

## దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణకు ఎమ్మెల్సీ..

2

## ఈసారైనా 30 రోజులు నిర్వహించండి

### అసెంబ్లీ సమావేశాల నిర్వాహణపై ఎమ్మెల్యే రఘునందన్

**హైదరాబాద్,విశాలభారతి:**

2014 నుంచి తెలంగాణ ఒక్క అసెంబ్లీ సెషనూ 30 రోజులు జరగలేదని బీజేపీ నేత, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ పేర్కొన్నారు. ఇప్పుడైనా అసెంబ్లీ సమావేశాలను నెల రోజులు నిర్వహించాలని సీఎం కేసీఆర్‌కు ఆయన లేఖ రాశారు. చర్చలకు ప్రతిపక్షాలు సిద్ధంగా ఉన్నా ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. భాజపా మినహా అన్ని పార్టీలు భారాసకు మిత్రపక్షాలేనని ఆరోపించారు. వరదలు, ట్రాఫిక్, తదితర అంశాలపై ఈ అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని రఘునందన్ డిమాండ్ చేశారు. అలాగే కాళేశ్వరం అప్పులపై సభలో ప్రజెంటేషన్ ఇవ్వాలన్నారు. మైనారిటీ బంధు అందరికీ ఇస్తున్నప్పుడు.. బీసీ బంధు ఎందుకివ్వరు?అని ప్రశ్నించారు. భారాసకు ఇవే చివరి అసెంబ్లీ సమావేశాలన్న రఘునందన్.. ఎన్నికల అక్రమాల కేసులున్న మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.





## హరియాణాలో చెలరేగిన హింస..

**-రెండు వర్గాల మధ్య రాళ్ల దాడి**
**-హోం గార్డు మృతి**

విశాలభారతి స్టేట్ బ్యూరో:హరియాణా నుహ్‌లో ఓ వర్గం నిర్వహించిన యాత్రను వేరొక వర్గానికి చెందిన యువత అడ్డుకోవడం వల్ల ఘర్షణలు తలెత్తాయి. ఈ ఘటనలో ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకున్నాయి. ఊరేగింపులో పాల్గొన్న వాహనాలకు అల్లరి మూకలు నిప్పంటించాయి. ఈ అల్లర్లలో కొంతమంది యువకులతో పాటు పోలీసు సిబ్బంది గాయపడ్డారు. అల్లరి మూకను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. ఓ సంస్థ కార్యకర్త సామాజిక మాధ్యమాల్లో పెట్టిన పోస్ట్ ఈ అల్లర్లకు కారణమని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు శాంతి భద్రతలను నెలకొల్పేందుకు హరియాణా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అల్లర్లు జరిగిన ప్రాంతంలో బుధవారం వరకు ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. రోడ్లపై జనం గుమిగూడడాన్ని నిషేధించారు పోలీసులు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అదనపు భద్రతా సిబ్బందిని హెలికాప్టర్ ద్వారా తరలిస్తున్నట్లు హరియాణా హోంశాఖ మంత్రి అనిల్ విజ్ తెలిపారు. అల్లర్లలో ఓ హోం గార్డ్ చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.



## వరద సహాయ చర్యలకు షేక్ అరీఫ్ లక్ష రూపాయల విరాళం

- **టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు చెక్కు అందజేత**

**హైదరాబాద్,విశాలభారతి:**తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న వరద సహాయక చర్యల కోసం టిటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ ఆరీఫ్ లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ మేరకు సోమవారం ఎన్టీఆర్ భవన్లో తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయి బాబా, రాష్ట్ర ఎస్సి సెల్ అధ్యక్షుడు పోలంపల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆమె అందాన్ని చూసే ఎంపీని చేశారు

**మొదటిపేజీ తరువాయి**

తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై ప్రియాంక చతుర్వేది తీవ్రంగా స్పందించారు. 'నేను ఎలా ఉన్నానో.. ఎక్కడ ఉన్నానో మీలాంటి వారు చెప్పాల్సిన అవసరం లేదు.. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు.. ఇవి మహిళల హుందాను దిగజార్చేలా ఉన్నాయి.. వారి అభిప్రాయాలను గౌరవించండి' అని ట్విట్టర్ వేదికగా స్పందించారు. అనంతరం తర్వాత ఆదిత్య ఠాక్రే కూడా ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు. "వక్రబుద్ధితో ఆలోచిస్తున్నారు.. ఇలాంటి నీచమైన మనస్తత్వం గల వ్యక్తులు ఎలా రాజకీయాల్లో ఉన్నారో నాకు అర్థం కావడం లేదు" అని మండిపడ్డారు.

## మణిపూర్ ఘటనపై
# పోలీస్ దర్యాప్తా?

**మొదటిపేజీ తరువాయి**

నిలదీసింది. జూన్ 24న దాన్ని మేజిస్ట్రేట్ కోర్టుకు ఎందుకు ట్రాన్స్ఫర్ చేశారని కూడా ప్రశ్నించింది సుప్రీంకోర్టు. న్యాయస్థానం అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పేందుకు తమకు కొంత సమయం కావాలని అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి అభ్యర్థించారు. ఈ సమాధానంపై కూడా సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇప్పటికే సమయం మించిపోతోందని, సర్వం కోల్పోయిన బాధితులకు తక్షణమే న్యాయం అందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. మణిపూర్ లో ఇప్పటివరకు నమోదైన జీరో ఎఫ్ఐఆర్ల వివరాలను అందించాలని.. మణిపూర్ బాధిత కుటుంబాలకు ఏవిధమైన సాయం అందుతుందో తెలియజేయాలని పేర్కొంది.

## నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతా

**మొదటిపేజీ తరువాయి**

లభిస్తుంది' అని అన్నారు. చిన్నతనంలో పనిచేసేందుకు సుముఖత చూపేవాడిని కాదని, అప్పుడే ఒకరి కింద పనిచేయకుండా.. నలుగురికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని నిర్ణయించుకున్నట్లు గడ్కరీ చెప్పారు.' నా తల్లిదండ్రులు నన్ను న్యాయ విద్య చదవాలని సూచించారు. కానీ, నేను వారికి నా లక్ష్యం గురించి స్పష్టంగా చెప్పాను. కులం, మతం, భాష ఆధారంగా వ్యక్తులు గొప్పవారు కారు. వ్యక్తిత్వం, లక్షణాలే వారి గొప్పతనాన్ని నిర్ణయిస్తాయి. నేను రాజకీయ నాయకుణ్ని. నాకు అన్ని వర్గాల వారి ఓట్లు కావాలి. అందుకే నేను కులం గురించి మాట్లాడను. అన్ని కులాల వారు నా కుటుంబ సభ్యులే, నాకు సోదరసమానులే' అని గడ్కరీ అన్నారు.

# ఆర్టీసీ విలీనం

**మొదటిపేజీ తరువాయి**

నిర్ణయం తీసుకున్నది. ఇప్పటికే రాయదుర్గం నుంచి ఎయిర్పోర్ట్ వరకు ఎయిర్పోర్ట్ ఎక్స్ప్రెస్కు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. హైదరాబాద్లో ఇప్పటికే 70 కిలోమీటర్ల మెట్రోకు అదనంగా 31 కిలోమీటర్లు ఎయిర్పోర్ట్ ఎక్స్ప్రెస్ రూపంలో అందుబాటులోకి రాబోతున్నది. కేబినెట్ తీసుకున్న నిర్ణయం మేరకు.. జూబ్లీ బస్టాండ్ వరకు తూంకుంట వరకు దాకా డబుల్ డెక్కర్ మెట్రోను ఏర్పాటు చేయబోతున్నది. ఒక లెవల్లో వాహనాలు, మరో లెవల్లో మెట్రో ఏర్పాటు చేయడానికి కేబినెట్ తీర్మానించింది. ప్యాట్నీ నుంచి కండ్లకోయ దాకా డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ను నిర్మించాలని కేబినెట్ నిర్ణయించింది. హైదరాబాద్లో మరో ముఖ్యమైన మార్గం ఇస్నాపూర్ - మియాపూర్ వరకు మెట్రోను విస్తరించాలని, మియాపూర్ నుంచి లక్డీకపూల్ వరకు, విజయవాడ రూట్లో ప్రస్తుతం ఉన్న మెట్రోను ఎల్బీనగర్ నుంచి పెద్ద అంబర్పేట వరకు హయత్నగర్ విస్తరించాలని, వరంగల్ రూట్లో ఉప్పల్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ వరకు, మహబూబ్నగర్ మార్గంలో భవిష్యత్లో కొత్తూరు నుంచి షాద్నగర్ వరకు విస్తరించాలని నిర్ణయించింది. ఉప్పల్ నుంచి ఈసీఐఎల్ క్రాస్ రోడ్డు వరకు, ఓల్డ్ సిటీ మెట్రోను పూర్తి చేస్తాం. ఓఆర్ఆర్ చుట్టూ ఎయిర్పోర్టు నుంచి కందుకూరు వరకు మొత్తం కలిపి రూ.60వేలకోట్లతో మెట్రోను రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్నది' అన్నారు.



## ఐటీ కారిడార్‌లో మహిళలకు ప్రత్యేక బస్సు

**- ప్రారంభించిన టీఎస్ఆర్టీసీ**

హైదరాబాద్,విశాలభారతి:నగరంలోని ఐటీ కారిడార్లో మహిళల కోసం ప్రత్యేక బస్సును టీఎస్ఆర్టీసీ నేడు ప్రారంభించింది. జేఎన్టీయూ-వేవ్‌రాక్ మార్గంలో ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ బస్సు నడుస్తుందని ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. మహిళా ప్రయాణికుల సౌకర్యార్థం త్వరలోనే మరిన్ని ప్రత్యేక బస్సులను టీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేయనుందని తెలిపారు. ఐటీ కారిడార్లో రాకపోకలకు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని మహిళలను ఆర్టీసీ కోరుతున్నట్లు సజ్జనార్ పేర్కొన్నారు.

## రాజీవ్ సాగర్ దుమ్ముగూడెం ప్రాజెక్టులను
# బిఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసింది

- **వరదల బీభత్సంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందించాలి**
- **వరద బీభత్సం పై కాంగ్రెస్ పార్టీగా గవర్నర్ కు వినతిపత్రం అందజేస్తాం**
- **సిఎల్పీ నేత భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, విశాలభారతి:**రాష్ట్రంలో భారీ వర్షాలు వస్తాయని తెలిసినప్పటికి అధికార యంత్రాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం చేయకపోవడం వల్ల పెద్ద ఎత్తున ప్రాణ,పంట ఆస్తి నష్టం జరిగిందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. ఈ సందర్భంగా సిఎల్పీ కార్యాలయంలో భట్టి మాట్లాడుతూ 60 మంది చనిపోవడం గతంలో ఎప్పుడు చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ధన మన ప్రాణాలు కాపాడాల్సినంత యంత్రాంగం ఉన్నప్పటికీ ప్రభుత్వ అశ్రద్ధ, మానవ తప్పిదాల వల్ల పెద్ద నష్టం జరిగిందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. 69 చెరువుల తెగిపోయి వాగులు పొంగడంతో మోరంచపల్లి ఊరు మునిగింది. చెరువుల మెయింటెన్స్ ను ప్రభుత్వం పట్టించుకోకుండా చేసిన నిర్లక్ష్య ఫలితమే చెరువులు, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల మరమ్మతులకు మెయింటెన్స్ ను ప్రభుత్వం పట్టించుకోకపోవడం, మెయింటెన్స్ కి నిధులు విడుదల చేయకపోవడం వల్ల మోరంచపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తి, పంట, పాడి నష్టం జరిగిందని తెలిపారు. సాంకేతికపరమైన ఆలోచనలతో కాకుండా రాజకీయపరమైన అవసరాల కోసం చెక్ డ్యాంల నిర్మాణం చేశారు.రిటైనింగ్ వాల్స్ కట్టకపోవడం వల్ల భూమి కోత జరిగి కిన్నెరసాని నదిపై నాగారం బ్రిడ్జి వద్ద 2 సంవత్సరాల క్రితం కట్టిన చెక్ డ్యాం కొట్టుకుపోయింది. రాష్ట్రంలో ఆనేక ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొనిఉందన్నారు. రాజకీయ,ఆర్థిక అవసరాల కోసం చెక్ డ్యాంల నిర్మాణం చేశారు తప్పా శాస్త్రీయంగా నిర్మాణం జరుగకపోవడమే కొట్టుకుపోయి వేల కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.సాంకేతికంగా అధ్యయనం చేయకుండా, శాస్త్రీయంగా ఇంజనీరింగ్ డిజైన్ చేయకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ సొంత ఆలోచనలతో కాళేశ్వరంపై చెక్ డ్యాముల మాదిరిగా సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టులను నిర్మాణం చేయడం వల్ల బ్యాక్ వాటర్ తో మంథని, చెన్నూరు, మంచిర్యాల నియోజక వర్గాల్లో లక్షల ఎకరాల పంట నీట మునిగిందని, రాజీవ్ సాగర్ దుమ్ముగూడెం ప్రాజెక్టులను గాలికి వదిలేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం రూ.750 కోట్లతో పూర్తయ్యే ఈ ప్రాజెక్టును సీఎం కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుగా రీడిజైన్ చేసి దానికి అనుగుణంగా సీతమ్మ సాగర్ ప్రాజెక్టును అడ్డగోలుగా కట్టడం వల్ల బ్యాక్ వాటర్ తో అనేక పరిసర ప్రాంతాల్లోని ఆనేక గిరిజనగూడెలు నీట మునిగాయని అన్నారు. పశువులు కొట్టుకుపోయి, ప్రజలు గల్లంతయ్యారని,ప్రజలు నివసించే ఊర్లలో పడవలు వేసుకొని తిరగాల్సిన దుస్థితిని సీఎం కేసీఆర్ తీసుకొచ్చిందు. కాంగ్రెస్ శాసనసభ్యులు సీతక్క, పొదెం వీరయ్య, శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు గారలు గోదావరి వరదతో తమ నియోజకవర్గాల్లో ముప్పు పొంచి ఉందని వెంటనే రెస్క్యూ టీంలను పంపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా పెడచెవిన పెట్టిన కేసీఆర్ బిఆర్ఎస్ రాజకీయ అవసరాల కోసం ప్రత్యేక విమానాలను పొరుగు రాష్ట్రాలకు పంపించి అక్కడి నాయకులను ప్రగతి భవన్ కు పిలిపించుకొని గులాబీ కండువలు కప్పారు. కానీ తెలంగాణ ప్రజలు అల్లాడిపోతుంటే మాత్రం పట్టించుకోకుండా పరిపాలన మొత్తం కేసీఆర్ గాలికి వదిలేశారు. అధికార యంత్రాంగాన్ని బిఆర్ఎస్ పార్టీ అవసరాల కోసం వాడటం వల్ల ఇలాంటి విపత్కర పరిస్థితిలో యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. భద్రాచలం ముంపునకు గురికాకుండ ఉండటానికి కరకట్టల నిర్మాణం, కాలనీల నిర్మాణానికి 1000 కోట్లు ఇస్తామని గత సంవత్సరం ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్ళీ వరదలు వచ్చి ముంపుకు గురైన పైసా ఇవ్వలేదని తెలిపారు. .2016 సంవత్సరంలో భద్రాచలం కు వెళ్లిన కేసీఆర్ రూ. 100 కోట్లు ఇస్తామన్నారు. గత సంవత్సరం వెయ్యి కోట్లు ఇస్తానని ఇవ్వలేదు. ప్రజలను మోసం చేయడం సీఎం కేసీఆర్ కు అలవాటయింది. భ్రమలు కల్పించి మోసం చేయడం కెసిఆర్ కు అలవాటైన విద్య. ప్రజల్ని కాదు భద్రాచలం రాముని సైతం మోసం చేయడం కెసిఆర్ కు అలవోకగా మారింది. ప్రజలను, దేవుడిని మోసం చేసిన సీఎం కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలని భద్రాచలం రాముడికి మొక్కి వచ్చాను. అనాలోచితంగా ఆశాశ్రీయంగా సీతారామ ప్రాజెక్టు కట్టి గిరిజనుల ముంపునకు కారణమైన సీఎం కేసీఆర్ల క్షల రూపాయలతో నిర్మించే ఇండ్లను సైతం ఇంజనీరింగ్ ప్లానింగ్ తో కట్టుకుంటాం. వేల కోట్లతో నిర్మించే ప్రాజెక్టులకు ఇంజనీరింగ్ డిజైన్ అవసరం లేదని కేసీఆర్ డిజైన్ చేయడం ఏంటి? వరదల భీభత్సంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెంటనే స్పందించాలి. సమీక్షాలు జరిపి తగిన నివారణ చర్యలు తీసుకోవడంతో పాటు నష్టపోయిన బాధితులను ఆదుకోవాలన్నారు. రాష్ట్రంలో జరిగిన వరద బీభత్సంపై రాష్ట్ర గవర్నర్ ను కలిసి కాంగ్రెస్ పార్టీగా వినతిపత్రం అందజేయనున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.

## దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణకు ఎమ్మెల్సీ..

**- దానం నాగేందర్‌కు లైన్ క్లియర్**

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో భేటీ అయిన తెలంగాణ కేబినేట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. శాసనమండలికి ఇద్దరు సభ్యలను ఎంపిక చేస్తూ కేబినెట్ నిర్ణయించింది. అల్ప సంఖ్యాకులుగా ఉన్న ఎరుకల సామాజిక వర్గానికి చెందిన కుర్రా సత్యానారాయణతో పాటు బలహీన వర్గాల బలమైన గొంతుగా ఉంటున్న దాసోజు శ్రవణ్‌కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవులు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కేటీఆర్ వెల్లడించారు. ఎమ్మెల్సీలకు సంబంధించిన ప్రతిపాదనను వెంటనే గవర్నర్‌కు పంపించనున్నట్టు కేటీఆర్ తెలిపారు. ఇదిలా ఉంటే గవర్నర్ తిప్పి పంపిన మూడు బిల్లులను కూడా ఆగస్టు 3 నుంచి నిర్వహిచబోయే అసెంబ్లీ సమావేశాల్లో తిరిగి తీర్మానం చేసి పంపుతాం అన్నారు. రెండోసారి తీర్మానం చేసి పంపిన బిల్లులను గవర్నర్ ఆమోదించక తప్పదు.. గవర్నర్‌కు మార్గం లేదు.. ఈసారి ఆమోదించాల్సిందే అన్నారు. మరోవైపు.. కేబినెట్ ఆమోదం తెలిపిన ఎమ్మెల్సీలను కూడా రిజెక్ట్ చేసేందుకు అవకాశం లేదని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

**దానం నాగేందర్‌కు లైన్ క్లియర్..**

కేబినెట్ లో తీసుకున్న ఈ నిర్ణయంతో ఖైరతాబాద్ నియోజకవర్గంలో నెలకొన్న టికెట్ల వివాదానికి ఫుల్‌స్టాప్ పడ్డటైంది. గతంలో ప్రత్యర్థులుగా పోటీ చేసిన దానం, దాసోజు ఇప్పుడు ఇద్దరూ ఒకే పార్టీలో ఉండటంతో ఇద్దరిలో ఎవరికి టికెట్ వస్తుందా అన్న సస్పెన్స్ ఉండేది. వాళ్లిద్దరి మధ్య కూడా పోటీ నెలకొంది. కాగా ఇప్పుడు దాసోజుకు ఎమ్మెల్సీ ఇవ్వటంతో.. దానం నాగేందర్‌కు లైన్ క్లియర్ అయ్యింది.



## నేడు మహారాష్ట్రకు సీఎం కేసీఆర్..

**మొదటిపేజీ తరువాయి**

అన్నభావ్ సాతే విగ్రహానికి నివాళులర్పించి మధ్యాహ్నం 1 గంటకు సాతే వారసుల ఇంటికి వెళ్తారు. వారితో మాట్లాడి అనంతరం 1.30 గంటలకు ఇస్లాంపూర్ లోని రఘునాథ్ దాదా పాటిల్ ఇంట్లో భోజనం చేస్తారు. సీఎం కేసీఆర్ మహారాష్ట్ర పర్యటనలో తెలంగాణలోని మాంగ్ సమాజ్ ప్రజలు పాల్గొనాలని మాంగ్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు గైక్వాడ్ తులసీదాస్ పిలుపునిచ్చారు.

**ఎవరీ అన్నా భావ్ సాఠే..?**

మహారాష్ట్ర యుగ కవిగా, దళిత సాహిత్య చరిత్ర ఆద్యుడిగా అన్నాభావ్ సాఠే పేరొందారు. 1920 ఆగస్ట్1న వాటేగావ్‌లో జన్మించిన సాఠే.. అంబేద్కర్ స్ఫూర్తితో దళిత ఉద్యమంలో చేరారు. అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా అనేక రచనలు చేశారు. మహారాష్ట్ర ఉద్యమంలో ఆయన కీలకపాత్ర పోషించారు.

**సాంగ్లీ జిల్లాలో రాజకీయ సమావేశం**

ఇటీవలే మహారాష్ట్రలో బీఆర్ఎస్ స్టీరింగ్ కమిటీని నియమించారు. వంశీధర్ రావును మహారాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ ఇన్ చార్జిగా ప్రకటించారు. ఈ నియామకాల అనంతరం తొలిసారి మహారాష్ట్రకు వెళ్తున్న సీఎం కేసీఆర్.. రేపు సాంగ్లీ జిల్లాలో స్థానిక బీఆర్ఎస్ నేతలతో సమావేశం అవుతారు. అనంతరం కొల్హాపూర్ లోని మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తారు. కొల్హాపూర్ లో దేవీ అంబాబాయి దర్శనం అనంతరం హైదరాబాద్ కి తిరుగు పయనం అవుతారు.





## రాక్షసుల నుంచి హుజూర్ నగర్ ని కాపాడుకుందాం

**- ఓజో ఫౌండేషన్ ఛైర్మెన్ పిల్లుట్ల రఘు**
**- వేపల మాధారంలో పీరుని పట్టుకొని నిప్పుల గుండంలో నడిచిన రఘు**

**హుజూర్ నగర్,విశాలభారతి:** నియోజకవర్గ పరిధిలోని యతవాకిళ్ల, మెళ్లచెరువు, వేపల మాదరం, చింత్రియాల గ్రామంలోని గ్రామ ప్రజలందరూ కలిసి జరుపుకునే పీర్ల పండుగ, మొహరం కార్యక్రమాలో హుజూర్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు పాల్గొని ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేపల మాధరం గ్రామంలో పీర్ల చావిడి నిర్మాణం చేశానని,గ్రామంలో మంచినీటి సమస్య ఉంటే పేద ప్రజల కోసం బోర్లు మోటర్లు ఏర్పాటు చేస్తానని కష్టం అన్న ప్రతి వాడికి అండగా ఉంటానని పేర్కొన్నారు.అనంతరం గ్రామ ప్రజలతో కలిసి మమేకమై పిరును ఎత్తుకొని నిప్పుల గుండంలో నడిచి హుజూర్ నగర్ భవిషత్తు మరుస్తానని హామీ ఇచ్చారు. గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గాన్ని పట్టి పీడిస్తున్న రాక్షసుల నుంచి హుజూర్ నగర్ నియోజకవర్గంను కాపాడుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామం పెద్దలు, ప్రజలు, యువత పాల్గొన్నారు.





# అసైన్డ్ భూముల్లో ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం

- **బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపణ**



**హైదరాబాద్,విశాలభారతి:**రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల ఎకరాల పేదల అసైన్డ్ భూములను బలవంతంగా గుంజుకుని ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం దుర్మార్గమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు.ఈ సందర్భంగా సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన ప్రభుత్వ,అసైన్డ్ భూములను బలవంతంగా గుంజుకుంటుందన్నారు.బహుజన వాదిననే ముసుగులో కేసీఆర్ దళితులను పదేళ్ల నుండి నిండా ముంచుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో బహుజనవాదం బలపడడంతో కేసీఆర్ కుట్రలతో భీమ్ ఆర్మీ చీఫ్ చంద్ర శేఖర్ ఆజాద్ ను ఉత్తర భారతదేశం నుంచి అరువుకు తెచ్చుకుంటున్నారని ఆరోపించారు. గతంలో డా.బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణకు అంబేద్కర్ మనుమడు ప్రకాష్ అంబేద్కర్ ను తీసుకువచ్చి,దళితులకు జరిగిన అన్యాయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. పేదల అసైండ్ భూముల్లో స్మశాన వాటికలు,పల్లె ప్రకృతి వనాలు కడుతున్న ప్రభుత్వం కేసీఆర్, కేటీఆర్,కవిత ఫామ్ హౌస్ లలో డంపింగ్ యార్డ్ లు,స్మశాన వాటికలు కడితే ఊరుకుంటారా అని ప్రశ్నించారు.పేద రైతుల దగ్గర భూములను గుంజుకుని బడా బాబులకు,కేసీఆర్ బినామీలకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. ఎన్నో ఏళ్ల నుంచి అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు చాలా రాష్ట్రాలు రెగ్యులరైజ్ చేసి,పట్టాలు ఇస్తున్నా తెలంగాణలో మాత్రం అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేయడంలేదన్నారు.ప్రభుత్వ భూములను అక్రమంగా బిఆర్ఎస్ పార్టీల ఆఫీస్ లకు ఇస్తున్నారని ఆరోపించారు.ప్రయివేట్ వ్యక్తులకు ఇచ్చిన అసైన్డ్ భూములపై విచారణ జరిపిస్తామన్నారు.అసైన్డ్ భూముల బలవంతపు అక్రమణలపై త్వరలోనే హైకోర్టులో పిల్ వేస్తామన్నారు. బడా బాబుల విలాసాల కోసం హైదరాబాద్,మానేరు నదిలపై కేబుల్ బ్రిడ్జిలు కడుతున్నారు కానీ, 70 శాతం ప్రజలు ఉండే గ్రామీణ ప్రాంతాల్లో వాగులపై కనీసం బ్రిడ్జిలు కట్టడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. భారీ వర్షాలకు వాగులు దాటుతూ చనిపోయిన వారంతా బహుజన వర్గాలే అన్నారు.ప్రజాధనంతో ముఖ్యమంత్రి ఫామ్ హౌస్ లకు అద్దాల లాంటి రోడ్లు వేసుకుంటున్నారు కానీ నదీ పరివాహక ప్రాంతాల్లో వంతెనలు నిర్మాణానికి బడ్జెట్లో నిధులు కేటాయించడం లేదన్నారు.భారీ వర్షాలకు సర్వం కోల్పోయిన మోరంచపల్లి,కొండాయి ప్రాంతాలకు ప్రభుత్వం వంద కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాదులో ఇళ్ల స్థలాలకు ఎల్ఆర్ఎస్ కట్టించుకుని భూములు రెగ్యులరైజ్ చేస్తున్న ప్రభుత్వం,అసైన్డ్ భూములను ఎందుకు పర్మినెంట్ చేయటం లేదను ప్రశ్నించారు. స్పెషల్ పోలీస్ బెటాలియన్ కానిస్టేబుల్ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసే జీవో నెం 46 ను ప్రభుత్వం తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు. లిక్కర్ స్కాం,టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలు,ఎమ్మెల్యేల ఆక్రమణల కబ్జాలు,పంచాయితీ కార్మికుల సమ్మెపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. బీఎస్పీ అధికారంలోకి రాగానే అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల దగ్గర ప్రభుత్వం గుంజుకున్న అసైన్డ్ భూములను తిరిగి రైతులకు పంచుతామన్నారు. అసైన్డ్ భూముల హక్కుల కోసం పోరాటం చేస్తున్న బీఎస్పీ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్ హెచ్ఎండిఏ పరిధిలోని అసైండ్ భూముల ఆక్రమణల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు.తదనంతరం ఎన్నికల ప్రచారాలు లోగోను ఆవిష్కరించారు. మీడియా సమావేశంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ డా.వెంకటేష్ చౌహాన్, రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ క్వీన్, రాష్ట్ర సెక్రెటరీ గుండెల ధర్మేంధర్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాచమల్ల జయసింహ, భూ రక్షణ సమితి నాయకులు మైసయ్య తదితరులు పాల్గొన్నారు.



## అవకాశవాదం కోసమే దాసోజు శ్రవణ్ వ్యాఖ్యలు

- రేవంత్ రెడ్డి పై దాసోజు శ్రవణ్ వ్యాఖ్యలు సరికాదు
- టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ బైకాని లింగం యాదవ్

**నాంపల్లి, విశాలభారతి:** టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకుడు దాసోజు శ్రవణ్ కుమార్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని దాసోజు శ్రవణ్ కుమార్ రంగులు మార్చే ఊసరవెల్లి లాగా పూటకో పార్టీ మారే దాసోజు శ్రవణ్ కుమార్ టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై అనుచితంగా ఇష్టానుసారంగా కెసిఆర్ వద్ద మెప్పుకోసం అవకాశవాదంగా మాట్లాడుతున్నాడని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ బైకానీ లింగం యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా గాంధీభవన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో డాక్టర్ లింగం యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏ మేరకు నెరవేర్చాడు గతంలో కేసీఆర్ను తిట్టిన దాసోజు శ్రవణ్ కుమార్ ఇవాళ కేసీఆర్ దొర గడీల్లో చేరి రేవంత్ రెడ్డి పై అనుచితంగా వ్యాఖ్యలు చేస్తున్నాడని అన్నారు. వరద బీభత్సానికి అనేక ఆస్తి ప్రాణ పంట నష్టం జరిగిందని దానికి కారణం రాష్ట్ర ప్రభుత్వం కాదా అని దాసోజు శ్రవణ్ ప్రశ్నిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముంపు ప్రాంతాలలో ముందస్తు చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అన్నారు.



## బాలలకు స్వేచ్ఛ, వికాసం కల్పించాలి

**ఆపరేషన్ ముస్కాన్ IX ద్వారా 85 మంది బాలలకు విముక్తి.**

**నల్లగొండ, విశాలభారతి:** బాలలకు స్వేచ్ఛా వికాసం కల్పించాలని యస్.పి అపూర్వ ఐపిఎస్ తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ నిరాదరణకు గురైన, తప్పిపోయిన, వెట్టి చాకిరికి గురౌవుతున్న బాలబాలికలను గుర్తించి వారిని సంరక్షించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని ఈ జూలై 1వ తేదీ నుండి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నెల రోజులుగా నిర్వహించిన ఆపరేషన్ ముస్కన్IX కార్యక్రమం ద్వారా 85 మంది బాలలను గుర్తించి 80 క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా బాలల యొక్క స్వేచ్ఛకు, వికాసానికి భంగం కలిగించిన, వెట్టి చాకిరీ చేయించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పరిశ్రమలు, బ్రిక్స్ తయారీ, హోటల్స్, లాడ్జ్, మినరల్ వాటర్ సప్లై, దుకాణాలు, ధాబాలు ఇలా ఎక్కడైనా పిల్లలు వెట్టి చాకిరీకి గురైతే సంభందిత యాజమాన్యా లపై కేసుల నమోదు తప్పవని హెచ్చరించారు. నెల రోజులుగా జిల్లాలో సబ్ డివిజన్ వారీగా మూడు పోలీస్ టీమ్స్ పని చేయడం జరిగినది, లేబర్, చైల్డ్ కేర్, రెవెన్యూ, హెల్త్, ఐసీడీస్, శిశు సంక్షేమం అధికారులతో సమన్వయంగా కలిసి పని చేశారని అన్నారు. నిరాదరణకు గురైన, తప్పిపోయిన పిల్లలు ఉన్న, వెట్టి చాకిరీకి గురవుతున్న పిల్లలు ఉన్న పోలీసులకు, చైల్డ్ కేర్ వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఇలాంటి పిల్లలను గుర్తించి పోలీస్ బరోసా సెంటర్, షీ టీమ్స్, డివిజన్ అధికారుల ద్వారా పిల్లలకు, తల్లిదండ్రులు, ఇండస్ట్రియల్ యజమానులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామని అన్నారు.

## కార్మికులు వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలి

**- మండల అధ్యక్షుడు చిట్యాల రవిచంద్ర**




**మోతె,విశాలభారతి:** కార్మికులు వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలని సోమవారం మండల కేంద్రంలో ఎమ్మార్వోకి కార్మికులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో 12,769 గ్రామపంచాయతీలో పని చేస్తున్న 50 వేల మంది కార్మికులు వేతనాలు పెంచి క్రమబద్ధీకరించాలని జేఏసీ ఆధ్వర్యంలో జూలై 6 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, వెంటనే జేఏసీతో చర్చలు జరపాలని అన్నారు. సపాయి కార్మికులే నిజమైన దేవుళ్ళు అని దండం పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్,పదకొండవ పీఆర్సీ జీవో నెంబర్ 60 ప్రకారం నెలకు 15,600 సిపాయిలకు, కారోబార్, బిల్ కలెక్టర్,ట్రాక్టర్ డ్రైవర్లకు, ఎలక్ట్రిషన్ లకు19500 రూపాయలు వేతనం ఇవ్వాలనే వారి న్యాయమైన డిమాండ్ ను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని పేర్కొన్నారు. పని భద్రతను హరించే మల్టీపర్పస్ విధానాన్ని జీవో నెంబర్ 51ను సవరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు పరుశురాములు, తిరపయ్య, అకుల్ ,లక్ష్మీనారాయణ నాగరాజు, గ్రామపంచాయతీ కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం

- హంస ఫౌండేషన్ అధ్యక్షురాలు చెరుకు లక్ష్మీ
- కారోబార్ బిల్ కలెక్టర్ లను సహాయపంచాయితీ కార్యదర్శిగా నియమించాలి
- వంట వార్పు కార్యక్రమనికి ఆర్థిక సహాయం చేసిన
- తెలంగాణ ఉద్యమకారుడు రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్.కె చాంద్




**రామన్నపేట,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 25వ రోజు కొనసాగుతున్న నేపథ్యంలో రామన్నపేట మండలంలో గ్రామపంచాయతీ కార్మికులకు హంస ఫౌండేషన్ అధ్యక్షురాలు చెరుకు లక్ష్మీ మరియు తెలంగాణ ఉద్యమకారుడు రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్.కె చాంద్ సంఘీభావన తెలిపారు.తుమ్మలగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికుడు వాటర్ మెన్ సింగరావు కిష్టయ్య మరణించడం జరిగింది అతని ఆత్మ శాంతించాలని మౌనం పాటించారు.అనంతరం తెలంగాణ ఉద్యమకారుడు రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్.కె చాంద్ ఆర్థిక సహాయంతో వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ కారోబార్ బిల్ కలెక్టర్ లను సహాయపంచాయితీకార్యదర్శిగా నియమించాలని అన్నారు.గ్రామాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ఏండ్ల తరబడి వెట్టి చాకిరి చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాలయాపన తగదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడంతో సరైన జీతం రాక కనీసం ఆరోగ్య భద్రత లేక వైద్యం చేయించుకోలేక అనేక మంది కార్మికులు మరణిస్తున్నారన్నారు. మల్టిపర్పస్ విధానంతో చేయలేని పనులు చేయిస్తుండటంతో పనులు చేయలేక పనిభారంతో ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రజా ప్రతినిధులకు లక్షల స్థాయిలో జీతాలు తీసుకుంటున్నప్పుడు పారిశుద్యం పనులు చేసే కార్మికులకు జీతాలు పెంచకపోవడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం పంతొమ్మిది వేల ఐదు వందల రూపాయలు కనీసం60 జీవో ప్రకారంగా వేతనాలుఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని మరణించిన కుటుంబానికి 10 లరూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని PF ESI కర్యం కల్పించాలని 60వ జీవ ప్రకారం వేతనాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము మా సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం మండల ప్రధాన కార్యదర్శి నకరికంటి రాము నాయకులు శుభకోటి శ్రీనివాస్ చారి ఎండి బాబు దొంత నరసింహ పాలెం స్వామి ముత్యాల సాయిలు దండిగా సైదులు బుడిది మారయ్య గాదె ఎల్లయ్య అనెగంటి మహేష్ కందుల నరసింహ మంటి నాగరాజు గాదె సాయిలు బాచుపల్లి సైదులు జింక లింగయ్య చెక్క శ్రీకాంత్ మంటి నాగరాజు, మెండె లావణ్య తదితరులు పాల్గొన్నారు

## సమన్వయంతో అసోసియేషన్ల ను అభివృద్ధి చేసుకుందాం



**కోదాడ,విశాలభారతి:** లారీ అసోసియేషన్, ప్యాడి కాన్వాసింగ్ అసోసియేషన్ సభ్యులు అందరం కలిసి సమన్వయంతో కలిసి ముందుకు సాగుతూ సంఘాలను బలోపేతం చేసుకుందామని పలువురు లారీ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ప్యాడి కాన్వాసింగ్ అసోసియేషన్ కార్యాలయంలో ఇటీవల నూతనంగా కాన్వాసింగ్ అసోసియేషన్ కు అధ్యక్షులుగా ఎన్నికైన పిన్నపురెడ్డి వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్త రాజారావు, ఉపాధ్యక్షులు ఆగిర్ మదన్మోహన్, సహాయ కార్యదర్శి తాళ్లూరి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి అప్పన సతీష్ కార్యవర్గమును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే అందరం కలిసి చర్చించుకుని పరిష్కరించుకుంటూ అభివృద్ధిలో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా, పూల బోకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోదాడ లారీ అసోసియేషన్ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామినేని శ్రీనివాసరావు, ఉమ్మడి నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రామారావు, గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకట నారాయణ, కొల్లు ప్రసాద్, మాజీ అధ్యక్షులు గుండపనేని నాగేశ్వరరావు, విలాస కవి నరసరాజు, మాజీ అధ్యక్షులు ఈద నాగిరెడ్డి, గట్ల కోటేశ్వరరావు, బోట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞాత సూర్యుడు అమరుడు లింగన్నకు విప్లవ జోహార్లు

- ఐఎఫ్ టీయు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్



**గరిడేపల్లి, విశాలభారతి:** అజ్ఞాత సూర్యుడు ప్రతిఘటన ఉద్యమ దళపతి ఆదివాసి ముద్దుబిడ్డ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పూనేం లింగన్న నాలుగో వర్ధంతి సభ. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో సోమవారం విప్లవ జోహార్లు అర్పిస్తూ 2019 జూలై 31న లింగన్నను పోలీసులు చుట్టుముట్టి చిత్రహింసలు పెట్టి కాల్చి చంపారని తెలిపారు. ఆదివాసి గిరిజన పేద ప్రజల సమస్యలపై,వారి హక్కుల కోసం అలుపెరగని పోరాటాన్ని నిర్వహించడాన్ని కొని ఆడారు. వేల ఎకరాల పూడి భూములు భూమిలేని పేద ప్రజలకు పంచి పెట్టి,ఆదివాసి హక్కులను హరించే విధంగా గుండాల నుండి వెళ్లగొట్టి అడవిలోనే ఖనీజా సంపదను దోచుకొని సామ్రాజ్యవాదులకు బడా పెట్టుబడిదారులకు అప్పజెప్పడానికి ప్రయత్నం చేయాలని ఈ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించిన లింగన్న ప్రజలను ఏకం చేసి ప్రతిగటించాడని అన్నారు. అందుకే కసాయి పోలీసు మూకలు కామ్రేడు లింగన్నను బూటక ఎన్కౌంటర్ పేరుతో కాల్చి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన్ని సంపితే వేలాది లింగన్నలు పుట్టుకొస్తారని మరణ అనంతరం ప్రజలు చేసిన ప్రతిఘటన మనందరికీ మార్గదర్శమని ఆయన అన్నారు.భూమి కోసం బుక్తి కోసం ప్రజల విముక్తి కోసం లింగన్న చూపిన ప్రతిఘటన పోరాటాలలో ప్రజలంతా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వీరండీ శివ,కామల్ల శ్రీను, కామల్ల సుందరయ్య, నాగేశ్వరరావు,రామలింగమ్మ, సైదమ్మ,అరవింద్,నాగరాజు, పద్మ,రామ,నరసయ్య పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల నిర్వహణ, మరమ్మత్తుల చేపట్టాలి



**కోదాడ,విశాలభారతి:** కోదాడ డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ప్రకాష్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణములో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిర్వహణ, మరమ్మత్తుల గురించి గతములో ఏర్పాటు అయిన సీసీ కెమెరాల సొసైటీ ప్రెసిడెంట్ భరత్ రెడ్డి, అడ్వైజరి మెంబర్లు డా సుబ్బారావు, డా శ్రీపతి రెడ్డి, మేళ్లచెరువు కోటేశ్వర్ రావు , కొమరగిరి రంగా రావుతో చర్చించినారు. ఈ సమావేశంలో డిఎస్పి ప్రకాష్ మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వీటి ద్వారా గతంలో ఎన్నో వివిధ రకాలైన నేరాలను ఛేదించి, నేరస్థులను పట్టుకొనటం జరిగిందని, ప్రస్తుతం కోదాడ పట్టణములో ఉన్న సీసీ కెమెరాల నిర్వహణ, మరమ్మత్తుల విషయంలో తక్షణం తదుపరి చర్యలు తీసుకొని, ఇప్పటి వరకు ఉన్న CC కెమెరాలతో పాటు మరిన్ని వాటిని అమర్చవలసిన ఉందని పనిచేయని సీసీ కెమెరాలకు తక్షణం మరమ్మత్తులు చేయించి వాటిని సరైన స్థితిలో ఉంచవలసిన అవసరం ఉన్నదని వారు కోరారు.



## మోడీ ,కెసిఆర్ ల పాలనకు చరమగీతం పాడుధాం

- బకాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి

**ఖమ్మం,విశాలభారతి:** టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కేంద్ర మాజీ ఏఐసీసీ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి ఆదేశాలతో, పాలేరు నియోజకవర్గంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ పాలేరు కార్యక్రమం ధ్వార వ్యాపార సముదయాలు, కిరాణం దుకానాలు, పూలు, పండ్ల దుకానాలు, ఇంటింటికి బీజేపీ,బిఆర్ఎస్ అప్రజాస్వామిక విధానాలు, కాంగ్రెస్ మేనిఫెస్టో లోని అంశాలతో రూపందించిన బ్రోచర్ లను ( కరపత్రాలను ) పంచుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం ఎం వెంకటాయపాలెంలో మాధవీ రెడ్డి ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ పాలేరు కార్యక్రమం లో భాగంగా అన్ని వర్గాల ప్రజలను కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా దూర్మార్గపు పాలనతో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది పాలు చేస్తున్న మోడీ ,కెసిఆర్ ప్రభుత్వాలకు చరమ గీతం పాడి అన్ని వర్గాల ప్రజలను కాపాడే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



## 'పంచాయతీ కార్మికుల ఉద్యమం తీవ్రతరం'

**తుర్కయంజాల్, విశాలభారతి:**

తమ సమస్యలు పరష్కరించాలని 26రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల గోడును ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని సీఐటీయూ జిల్లా నాయకులు ఏర్పుల నర్సింహ అన్నారు. హయత్నగర్ మండల కార్యాలయం నుంచి విజయవాడ హైవేపై సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు భారీ ర్యాలీ, శవయాత్ర నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ప్రభుత్వం దిగిరాకపోవడాన్ని నిరసిస్తూ శవయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కనకయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండె శివకుమార్, కార్మికులు అంజయ్య, లింగం, మల్లమ్మ, అనిత, జ్యోతి, లక్ష్మమ్మ, అశోక్, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు గుర్తింపు ఏది

**- సంగిశెట్టి క్రిస్టఫర్**



**యాదాద్రి భువనగిరి, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు గుర్తింపు ఏదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. రాష్ట్ర సాధన కోసం ఆనాటి సమైక్య పాలకులు అనేక నిర్బంధాలు పెట్టిన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విరోచితమైన పోరాటాలు చేసి జైలు నిర్బంధాలను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తే నేటి వరకు ఆనాటి ఉద్యమ నాయకుడే నేటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటివరకు ఉద్యమకారులను గుర్తించకపోవడం బాధాకరమని ఝార్ఖండ్ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి గౌరవిస్తూ ఉద్యమకారులకు నెల నెల పెన్షన్ సౌకర్యం కల్పిస్తున్నదని అనేక రాయితీలతో కూడుకున్న పథకాలు అందిస్తున్నదని మరి మన రాష్ట్రంలో ఇప్పటివరకు గుర్తింపుకు నోచుకోక ఆర్థికంగా చితికిపోయి నష్టపోయిన ఉద్యమకారులు ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని గత ఐదు సంవత్సరాల నుండి ఉద్యమకారుల ఫోరం డిమాండ్ చేస్తున్నట్టుగానే ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి తెలంగాణ సమరా యోధులుగా గుర్తించాలని. అన్నారు ఈనెల 20న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును జయప్రదం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఉద్యమకారులందరూ పార్టీలకు అతీతంగా తరలి రావాలని ఆయన కోరారు ఈ సమావేశంలో ఎస్కే చాందు సంగిశెట్టి జనార్ధన్ ఉమా కళ్యాణి రమేష్ శ్రీనివాస్ యాదగిరి రాజు తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబాలను పరామర్శించిన సంగప్ప

**నారాయణఖేడ్,విశాల భారతి:**

సంగారెడ్డి జిల్లా సిర్గాపుర్ మండల పరిధిలోని వంగ్దాల్ గ్రామంలో బీజేపీ నాయకులు బాలాజీ పాటిల్ కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప పరామర్శించారు. ఇటీవల ఆయన సోదరుడు మహాదేవ పాటిల్ భార్య అనారోగ్యం తో మరణించారు. విషయం తెలుసుకుని వారి కుటుంబానికి సంగప్ప ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అదే విదంగా మండల కేంద్రంలో శంకర్ రెడ్డి నీ అధికార ప్రతినిధి సంగప్ప పరామర్శించారు. ఇటీవల ఆయన తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని ఇంటికి వచ్చారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి సంగప్ప అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు సంగప్ప పేర్కొన్నారు. ఆయన వెంట నారాయణఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజినీ కాంత్, సిర్గాపూర్ ఎంపీటీసీ పీరప్ప, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ రెడ్డి, శంకర్ రావు రావు పాటిల్, టౌన్ ప్రెసిడెంట్ తుకారాం పాటిల్, పట్నం మాణిక్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాకర్, ఈశ్వర్ పాల్గొన్నారు.



# గురుకుల అభ్యర్థులకు ఒకే పరీక్ష కేంద్రాని ఏర్పాటు చేయాలి

- **మల్టిపర్పస్ పరీక్ష సెంటర్స్ విధానాన్ని రద్దు చేయాలి**
- **ఏ జిల్లా అభ్యర్థులకు ఆ జిల్లాలో పరీక్ష నిర్వహించాలి**
- **పివైఎల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్గొండ నాగయ్య, ధరావత్ రవి**

**కోదాడ,విశాలభారతి:** గురుకుల విద్యాలయాలలో జేఎల్, డిఎల్, టిజిటి, పిజిటి, లైబ్రేరియన్ ఉద్యోగ నియామక పరీక్షల కోసం ఆగస్ట్ 1 నుండి 23 వరకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే పరీక్ష విధానంలో ఒకే అభ్యర్థికి మూడు, నాలుగు సెంటర్స్ కేటాయించడం నిరుద్యోగుల్లో గందరగోళం సృష్టించడమేనని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్గొండ నాగయ్య డి రవి అన్నారు. స్థానిక లాల్ బంగ్లాలో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జేఎల్, డిఎల్, టీజీటి, పిజిటి, లైబ్రేరియన్ పరీక్షలు రాసే అభ్యర్థులకు కేటాయించిన పల్టీపర్పస్ (ఒకే అభ్యర్థి మూడు పరీక్ష సెంటర్స్ లో రాయడం) పరీక్ష విధానంతో అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానంతో సుదూర ప్రాంతాలకు వెళ్లలేని గర్భిణీస్త్రీలు, వికలాంగులు, పిల్లతల్లులతో పాటు ఆర్థిక స్తోమతలేని నిరుద్యోగులకు ఇబ్బందులు ఎదురవవుతాయి అని పేర్కొన్నారు. ఏండ్ల తరబడి ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం కండ్లు కాయకాసేలా ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం నిరాశే మిగుల్చుతుంది అని అన్నారు. వెంటనే ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలి, అభ్యర్థులకు ఇబ్బందులు ఎదురవ్వకుండా, మల్టిపర్పస్ పరీక్ష విధానం రద్దు చేసి, ఏ జిల్లా అభ్యర్థులకు ఆ జిల్లా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.



# వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

**పాలకుర్తి,విశాలభారతి:**

అధిక వర్షపాతం వల్ల నష్టపోయిన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,సోమవారం పాలకుర్తి లో స్థానిక పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ" అధిక వర్షపాతాల వల్ల రైతుల పంట పొలాలు అనేక ఎకరాలలో నష్టపోవడం జరిగింది, అదేవిధంగా పత్తిపంట దెబ్బతిన్నదని వాటిని అంచనా వేసి రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని, గతంలో అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఎకరానికి 10 వేల రూపాయలు ఇస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారని అయినప్పటికీ ఆ నష్ట పరిహారం ఇప్పటికీ అందకపోవడం

ప్రభుత్వ నిర్లక్ష్యముకు నిదర్శనం అని అన్నారు , అదేవిధంగా నష్ట పోయిన పంటలకు ప్రభుత్వం ఉచితంగా ఎరువులు అందించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, నియోజకవర్గ సహ కన్వీనర్ సుంకర్నేని కోటేశ్వర్, తొర్రూరు మండల అధ్యక్షులు పల్లె కుమార్, పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# రుద్ర చండీయాగంలో జేనవడే సంగప్ప

**నారాయణఖేడ్, విశాల భారతి:**

నారాయణఖేడ్ పట్టణంలోని మహతి జ్యోతిష్యాలయంలో గురురాజ్ శర్మ ఆధ్వర్యంలో అధిక మాసం సందర్భంగా నెలరోజులు పాటు కొనసాగుతున్న రుద్ర చండీ యాగం సోమవారం వైభవంగా కొనసాగింది.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవడే సంగప్ప ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పురోహితులు మాట్లాడుతూ ఈ మాసంలో పూజా కార్యక్రమాలు చేయడం వల్ల దేవి కటాక్షం పొందవచ్చన్నారు .



# క్యాన్సర్ పేషెంట్ కి ఎన్ఎంఆర్ యువసేన చేయూత

**బొల్లారం మున్సిపాలిటీ, విశాల భారతి:**

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని వై ఎస్ ఆర్ కాలనీలో నివాసముంటున్న లక్ష్మమ్మ అనే మహిళ క్యాన్సర్ తో బాధపడుతున్నట్లు ఎన్ఎంఆర్ యువసేనకి తెలియడంతో ఆ వ్యక్తికి 5 వేలు రూపాయలు బొల్లారం ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు అందజేశారు. బాధితురాలు ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేలం మధు ముదిరాజుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ సేవలు విస్తరిస్తాం

**పాలకుర్తి,విశాలభారతి:**

పాలకుర్తి సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి నూతన కార్యవర్గ ప్రమాస్వీకారం జరిగింది, అధ్యక్షుడిగా వీరమనేని సోమేశ్వర్ రావు (కాంట్రాక్టర్ ) కార్యదర్శి గా జోడు యాకన్న కోశాధికారి గా గజ్జి సంతోష్ కుమార్ ఇతర పదవులకు క్లబ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు,

లయన్స్ క్లబ్ సేవలు ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా జరుగుతున్నాయని, మన పూర్వ వరంగల్ జిల్లా పరిధిలో ఈ నెలలోనే 40 లక్షలు గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా వున్న క్లబ్ ల ద్వారా మరో 40 లక్షలు కలిపి సుమారు 80 లక్షలు వివిధ సేవ కార్యక్రమాలు అనగా బాడీ ఫ్రీజర్స్, నోట్ బుక్స్,స్కూల్ బ్యాగులు, సిమెంట్ బెంచీలు, అన్నదాన,ఆరోగ్య రక్త దాన శిబీరాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు, పాలకుర్తి పరిధిలో మూడు బాడీ ఫ్రీజర్లు బెంచీలు నోటుబుక్స్ తదితర 5 లక్షల విలువ తో కూడినవి పంపిణీ చేస్తున్నట్లు,శాశ్వత ప్రాజెక్ట్ ల కింద లయన్స్ భవన్లు




నిర్మిస్తున్నట్లు తెలిపారు.

**మీల్స్ ఆన్ వీల్స్**

జనగామ చంపక్ హిల్స్ లోని మాత శిశు సంక్షేమ ఆసుపత్రి లో ప్రతి రోజు అల్పాహార వితరణ గత నెల రోజులుగా జరుగుతున్నట్లు రోజు సుమారు 300 మందికి అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. సేవభావం గల దాతలు కుడా ముందుకు రావాలని లాయనిజం లో చేరాలని కోరారు.

**లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి సేవా భారతి మహిళా క్లబ్ ఆవిర్భావం**

క్లబ్ అధ్యక్షులు వీరమనేని సోమేశ్వర్ రావు ఆధ్వర్యంలో నూతనంగా మహిళా క్లబ్ ను ముఖ్య అతిథులచే ప్రారంభించారు, సుమారు 25 మంది మహిళలు పాల్గొని ఉత్సాహంగా వివిధ సమాజ సేవ లో పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పూర్వ గవర్నర్లు కన్నా పరశురాములు,పోకల చందర్, తమ్మెర లక్ష్మినరసింహ రావు, జిల్లా కోశాధికారి వనం గోపాల్ రావు, క్లబ్ విస్తరణ అధ్యక్షులు లాయర్ ప్రసాద్ రావు, జిల్లా నాయకులు,కృష్ణ జీవన్ బజాజ్ అజిత్,జయశ్రీ, హరికిషన్ రెడ్డి, ప్రాంతీయ నాయకులు శారదా,కదిరే రాజశేఖర్ రెడ్డి, పద్మజ రావు, క్లబ్ చార్టర్ అధ్యక్షులు ఎర్రబెల్లి రాఘవ రావు, డాక్టర్ మంద బుచ్చిరెడ్డి,రీజియన్ చైర్మన్ రాపాక విజయ్, జోన్ చైర్మన్ నంగునూరి రవీందర్, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, జైన రమేష్,ల తో పాటు జైపాల్ రావు, సంధాన కర్త గా రాపాక రమేష్,శీల చంద్రశేఖర్,చిదురాల మహేందర్,పన్నీరు సారంగపని,మాచర్ల పుల్లయ్య,వీరమనేని యాకాంతరావు, బొబ్బల అశోక్ రెడ్డి, పోగు శ్రీనివాస్,నకీర్త యాకయ్య,సీనియర్ సభ్యులు అబ్బాస్ అలీ, తాళ్లపల్లి ఉప్పలయ్య, కారుపోతుల శ్రీనివాస్, కారుపోతుల వెంకటేశ్వర్లు,సభ్యులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకదారుల సహకార సంఘం

# ఎన్నికల్లో బిఆర్ ఎస్ కు ఎదురుగాలి





- **కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు నలుగురు విజయం**
- **స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురు విజయం**
- **బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు ఓటమి**

**శాలిగౌరారం,విశాలభారతి:** ఊట్కూరు గ్రామంలో సోమవారం రహస్య బ్యాలెట్ విధానం ద్వారా శివగంగ ప్రాథమిక గొర్రెల పెంపక దారుల సహకార సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా 19 మంది అభ్యర్థులు బరిలో నిలవగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు నలుగురు విజయం సాధించగా జనరల్ గా బరిలో దిగిన స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురు విజయం సాధించారు. ఈ సందర్భంగా అధికార పార్టీకి ఊట్కూరు గ్రామంలో అధికార పార్టీకి ఎదురుగాలి తగిలింది.అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులు ఏ ఒక్కరు కూడా గెలవకపోవడంతో బిఆర్ఎస్ వ్యతిరేక విధానాలు ప్రజలు చూపెట్టారని మండల వ్యాప్తంగా చర్చ కొనసాగుతుంది. స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో దిగిన తెలంగాణ ఉద్యమకారుడు రావుల శ్రీను,విద్యావేత్త రావుల వీరయ్య ,బిఆర్ ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు మోదాల రమేష్ విజయం సాధించారు. ఈ సందర్భంగా స్వతంత్ర అభ్యర్థులు మాట్లాడుతూ శివగంగ గొర్రెల సహకార సంఘం ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసినప్పటికీ గొల్ల కురుమలు ఆదరించి గెలిపించినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో స్వతంత్రంగా గ్రామం తో పాటు మండల వ్యాప్తంగా తెలంగాణ ఉద్యమకారులను, సామాజికవేత్తలను స్వతంత్రులను ఏకం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మాజీ ఎంపీటీసీ కొనపాకుల ఎల్లమ్మ, కుర్ర లింగయ్య , బొడ్డు సోమలింగయ్య ,బుర్రె రాములమ్మ విజయం సాధించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాకాల సతీష్ మాట్లాడుతూ రాబోయే కాలంలో ఏ ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించినందుకు గొల్ల కురుమలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడంతో పాటు విజయం సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు .



# వర్షాలతో బొగ్గు ఉత్పత్తికి ఆటంకాలు

**లక్ష్యాన్ని దెబ్బతీసిన ఓపెన్ కాస్టులు**

**రామగుండం,వాస్తవ దర్పణం:** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సింగరేణి ఓపెన్ కాస్టుల్లో మళ్లీ బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. దీంతో సింగరేణి లక్ష్యాలకు కొంత గండి పడిరదని తెలుస్తోంది. ఇటీవల ఎడతెరిపిలేని వర్షాల కారణంగా ఓపెన్ కాస్టుల్లో నీరునిండిపోయింది. ఓపెన్ కాస్టుల్లో నీరు తోడితే తప్ప ఉత్పత్తికి అవకాశాలు లేకుండా పోయాయి. దీంతొ కొన్ని రోజులపాటు ఉత్పత్తికి విఘాతం కలిగింది. ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు గనిలోకి వాననీరు వచ్చి చేరింది. బొగ్గు వెలికి తీసే కోల్‌బెల్ట్ నీటిలో పూర్తిగా మునిగిపోయింది. దాంతో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడిరది. ఓసిలోకి వెళ్లే రహదార్లు బురద మయంగా మారాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వాన తెరపి ఇచ్చిన కొద్ది సమయంలో రోడ్ల మీద ఉన్న బురద, నీటిని తొలగించే పనులు చేస్తున్నారు. కాని ఆ పనులు పూర్తి కాకముందే వానలు తిరిగి అందుకుంటున్నాయి. ఫలితంగా పనులు ఏమాత్రం ముందుకు సాగని పరిస్థితులు నెలకొన్నాయి. గనిలోకి చేరిన నీటిని మోటార్లతో బయటికి పంపిస్తున్నట్లు ఓసీ ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా కోల్‌యార్డులో నిల్వ ఉన్న బొగ్గును రవాణా చేస్తున్నామని పేర్కొన్నారు. భారీ వర్షాలు నియోజకవర్గాన్ని ముంచెత్తాయి.. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లాయి. చెరువులు, కుంటలు మత్తడి పోస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ప్రధాన వాగులు ఉధృతంగా ప్రవహించాయి. వాగువెంట ఉన్న పంట చేలన్నీ జలమయమయ్యాయి.





## భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి

# జిల్లా నూతన అధ్యక్షులుగా కుర్ర గోపి యాదవ్

**గరిడేపల్లి ,విశాల భారతి:**

గరిడేపల్లి నుంచే వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించకుండా గల్లీలో ఢిల్లీలో రాజకీయం చేస్తున్న రాజకీయ పార్టీలపై యుద్ధం చేస్తామని భారత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సూర్యాపేట జిల్లా నూతన అధ్యక్షులు కుర్ర గోపి యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవ సభలో రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తొలత సూర్యాపేట జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కుర్ర గోపి యాదవ్ చేత ప్రమాణ స్వీకారం చేయించి అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల సమాజానికి రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు రాజకీయ పార్టీలు ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం వికలాంగుల సమాజాన్ని కేవలం పెన్షన్ కే అనీ అన్ని రంగాల్లో అడుగడుగునా అణచివేసిందని. వికలాంగుల పెన్షన్ 10 వేలకు పెంచాలని పోరాటాలకు సిద్ధమవుతున్న వికలాంగుల సమాజం యొక్క ఉద్యమాలను ముందుగానే పసికట్టిన ముఖ్యమంత్రి ఆ ఉద్యమాలను అణచివేసే క్రమంలో భాగంగానే వికలాంగుల పెన్షన్ 1000 వేయ్యి రూపాయలు పెంచుతున్నామని ఆర్భాటంగా ప్రకటన చేశారన్నారు. వికలాంగుల ఉద్యమాలను చూసి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఓటమి భయం పట్టుకుందని అందుకే వికలాంగుల ఓట్లను ముచ్చటగా మూడోసారి దండుకునేందుకు అటహాసంగా పెన్షన్ పెంపు ప్రకటన చేశారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వికలాంగుల ఉద్యమాలకు భయపడుతున్నారు అనడానికి ఆసరా పింఛన్ దారుల్లో కేవలం ఒక్క వికలాంగుల పెన్షన్ మాత్రమే పెంచడమే నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు కొల్లూరి ఈదయ్య బాబు ,షేక్ రఫీ, జిల్లా సీనియర్ నాయకులు గుర్రం నరేష్ రెడ్డి,సంఘం మహిళ నాయరాలు నాగమణి,సంఘం నాయకులు అమరారపు సైదులు,నారా లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు,శ్రీను,జిల్లా సీనియర్ నాయకులు గుణగంటి వెంకటేశ్వర్లు గౌడ్, పల్స జానయ్య గౌడ్, కొండ సైదులు యాదవ్,మున్న మధు యాదవ్, పలువురు సంఘం జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈజీ మనీ కోసం దారి దోపిడీ

- **సాఫ్ట్వేర్ ఉద్యోగిపై దాడి**
- **ముగ్గురు నిందితుల రిమాండ్**
- **రూ.50 వేలు నగదు, ఒక కారు, స్కూటీతో పాటు 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం**
- **వివరాలను వెల్లడించిన సంగారెడ్డి జిల్లా ఎస్పీ రమణ కుమార్**

**పటాన్ చెరువిశాలభారతి:** ఈజీ మనీ కోసం దారి దోపిడీ దొంగలుగా మారిన యువకులు, దారి కాశారు. నడుచుకుంటూ వెళ్తున్న ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగిని నిర్మానుష్య ప్రాంతంలో రోడ్డుపై అడ్డుకుని చితకబాది దొంగతనం చేశారు. మొబైల్ ఫోన్ తో పాటు పర్స్ లాక్కుని అందులోని నగదును, డెబిట్, క్రెడిట్ కార్డులను తీసుకుని జల్సాలకు వాడిన నిందితులను, బాధితుని ఫిర్యాదు మేరకు బీడీఎల్ భానూర్ పోలీసులు కేసు నమోదు చేసి చాకచక్యంగా ఆ దొంగలను పట్టుకుని రిమాండ్ కు తరలించారు. సోమవారం పటాన్ చెరు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, సీఐ లాలూ నాయక్, బీడీఎల్ భానూర్ సీఐ రవీందర్ రెడ్డిలతో కలిసి సంగారెడ్డి జిల్లా ఎస్పీ రమణ కుమార్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పటాన్ చెరు మండలం బీడీఎల్ భానూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాటి చౌరస్తాలో బస్సు దిగి వెళ్తున్న సాఫ్ట్ వేర్ ఉద్యోగి రవి కుమార్ పై ఈ నెల 27న పటాన్ చెరుకు చెందిన మహమ్మద్ ఆసిఫ్ (20), జహీరాబాద్ కు చెందిన పట్లోళ్ల వినయ్ (23), మేడ్చల్ కు చెందిన బొర్రా మణిదీప్ రెడ్డి (22) అనే ముగ్గురు యువకులు దాడి చేశారు. అతని వద్ద నుండి మొబైల్ ఫోన్ తో పాటు ఏటీఎం కార్డులు ఉన్న పర్స్ ను లాక్కొని దోపిడీకి పాల్పడ్డారు. వాటిలో డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డులను ఫోన్ లోని లొసుగుల ఆధారంగా పిన్ సేకరించి లక్ష రూపాయలు డ్రా చేసి జల్సాలకు పాల్పడ్డారు. సాఫ్ట్ వేర్ ఉద్యోగి రవి కుమార్ ఫిర్యాదుతో బీడీఎల్ సీఐ రవీందర్ రెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పోలీసులు మూడు రోజుల్లో కేసును చేదించి ముగ్గురు నింధితులను రిమాండ్ కు పంపారు. వారిని అదుపులోకి తీసుకోని విచారించగా వారి వద్ద నుండి రూ.50 వేలు నగదు, ఒక కారు, స్కూటీతో పాటు మూడు మొబైల్ ఫోన్లు స్వాదీనం చేసుకొని రిమాండ్ కు తరలించామని ఎస్పీ వెల్లడించారు. ప్రజలు, వ్యాపారస్తులు వీలైనంతవరకు వారి ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేరస్తులను త్వరగా పట్టుకోవడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకంగా మారుతుందని తెలిపారు. చుట్టుపక్కల ఎలాంటి నేరాలు జరిగిన ప్రజలు పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని, ఆ యొక్క సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని చెప్పారు. పటాన్ చెరు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి పర్యవేక్షణలో, బీడీఎల్ భానూర్ సీఐ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కేసును త్వరగా చేదించినందుకు ఈ సందర్భంగా వారికి ఎస్పీ రమణ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.






# కాలనీ నీట మునిగినా..పట్టించుకోరా ?

- వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోతే ఆందోళన
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి
- నీట మునిగిన నందన్ రతన్ ప్రైడ్ కాలనీలో పర్యటన

**పటాన్ చెరువిశాలభారతి** : కాలనీ నీటి మునిగిన పట్టించుకునే నాధుడే లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. వరద నీటితో ప్రజలు అవస్థలు పడుతుంటే అధికారులు పత్తా లేకుండా పోయారని ఆమె మండిపడ్డారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని నందన్ రతన్ ప్రైడ్ కాలనీలో వరద నీరు నిండడంతో సోమవారం ఆమె పర్యటించి, పరిశీలించారు. కాలనీవాసులను కలిసి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా నందన్ రతన్ ప్రైడ్ కాలనీలో చిన్నపాటి వర్షానికి ఇండ్లు నీట మునిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇంత జరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. డెవలపర్ కి పక్కన చెరువు ఉండగా ఏ విధంగా పర్మిషన్ ఇచ్చారని ప్రశ్నించారు. డెవలపర్ కూడా వరద నీటికి పరిష్కారం చూపించకుండా ఇండ్లు అమ్ముకొని వెళ్లిపోవడం జరిగిందన్నారు. జిహెచ్ఎంసి అధికారులు కూడా గత మూడు సంవత్సరాలుగా వరద నీరు చేరుతున్న పట్టించుకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గోదావరి అంజిరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, బీజేపీ నాయకులు జైపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి యాదిరెడ్డి, మల్లేష్, మహిళా నాయకురాలు పూర్ణిమ, బసవమ్మ, గీత, కాలనీవాసులు మిశ్రా, సత్య, తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి హరీష్ రావును కలిసిన కార్పొరేటర్ పుష్ప నగేష్

**- అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వినతి**

**పటాన్ చెరువిశాలభారతి:** రామచంద్రపురం డివిజన్ పరిధిలో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును కోరారు. సోమవారం కార్పొరేటర్ పుష్ప మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. డివిజన్ పరిధిలోని సమస్యలపై మంత్రితో చర్చించి, అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బూరుగడ్డ నగేష్, బూరుగడ్డ రాకేష్ పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్ పుష్ప అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ అన్నారు. డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీ హెచ్.పీ పెట్రోల్ పంపు వెనకాల జరుగుతున్న డ్రైనేజీ పనులను కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ స్థానిక కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. పనుల్లో నాణ్యత లోపం లేకుండా త్వరగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇస్నాపూర్ వరకు మెట్రో కూత..

- సీఎం కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఫలించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కృషి
- గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా సత్యనారాయణ ఎంపిక పట్ల హర్షం



**పటాన్ చెరువిశాలభారతి :** మియాపూర్ నుండి పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ చౌరస్తా వరకు మెట్రో రైలు ఏర్పాటు చేస్తూ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల పటాన్ చెరులో జరిగిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి శంకుస్థాపన సభలో.. నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు మెట్రో రైలు పొడిగించాలని కోరుతూ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్ కి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం..తొలి క్యాబినెట్ లోనే మెట్రో రైల్ విస్తరణ పనులకు ఆమోదం తెలుపుతామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. సోమవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలోనే మెట్రో రైల్ విస్తరణ పనులకు ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న పటాన్ చెరు నియోజకవర్గం అన్ని రంగాలలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం ప్రజలకు అందుబాటులో ఉంచాలన్న సమున్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మెట్రో రైలు విస్తరణ పనులకు త్వరితగతిన ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. మెట్రో రైలు విస్తరణకు సంపూర్ణ సహకారం అందించిన రాష్ట్ర మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ భూపాల్ రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**ఎమ్మెల్సీగా సత్యనారాయణ ఎంపిక పట్ల హర్షం..**

గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యులుగా సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు, సీనియర్ నాయకులు కుర్ర సత్యనారాయణను ఎంపిక చేస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం పట్ల ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణకు శుభాభినందనలు తెలిపారు.



## సమాజ సేవలో ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదర్శం

- సంగారెడ్డి ఎస్పి రమణ కుమార్
- రూ.4 లక్షల సొంత నిధులతో పోలీసు సిబ్బందికి రేయిన్ కోట్లు

**పటాన్ చెరువిశాలభారతి:** సమాజ సేవలో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అందరికీ ఆదర్శమని సంగారెడ్డి జిల్లా ఎస్పీ రమణ కుమార్ అన్నారు. సమాజ సేవలో పోలీసు శాఖ పాత్రను గుర్తించి, వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు మానవతా దృక్పథంతో నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న పోలీసులకు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి 4 లక్షల రూపాయల సొంత నిధులతో రేయిన్ కోట్లను అందించారు. సోమవారం
పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలో విధులు నిర్వర్తిస్తున్న 425 మంది పోలీసులకు జిల్లా ఎస్పీ రమణ కుమార్, నియోజకవర్గ ప్రజాప్రతినిదుల చేతుల మీదుగా రేయిన్ కోట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ రమణకుమార్ మాట్లాడుతూ...ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు పుత్ర శోకం కలగడం అత్యంత బాధాకరమన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లోనూ పోలీసు శాఖ కోసం సొంత నిధుల రేయిన్ కోట్లు పంపిణీ చేయడం ఎమ్మెల్యే నిబద్ధతను చాటుతోందని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పోలీసు శాఖలో చేపట్టిన విప్లవాత్మక సంస్కరణల మూలంగా దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలు సైతం రాష్ట్రంలో నెలకొల్పపడుతున్నాయని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కుమారుడు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి అకాల మరణం పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, జడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, ఎంపీపీలు సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, దేవానందం, ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, కార్పొరేటర్లు పుష్ప నగేష్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, వెంకటరెడ్డి, వెంకటేష్ గౌడ్, పార్టీ డివిజన్ల అధ్యక్షులు ఆఫ్జల్, గోవింద్, రాజేష్, ప్రజా ప్రతినిధులు, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.



## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

**అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**పటాన్ చెరువిశాలభారతి :** గుమ్మడిదల గ్రామంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. దుర్గ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం అనంతారం గ్రామంలో ఘనంగా బోనాల ఉత్సవంలో పాల్గొని పోచమ్మ అమ్మవారిని ప్రత్యేక పూజలు చేశారు. తొట్టెల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రెసిడెంట్స్ నర్సింగ్ రావు, వడ్డె క్రిష్ణ, ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీటీసీ నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, ఉప అధ్యక్షుడు రాజు గౌడ్, పెంట రెడ్డి, జయశంకర్, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, చంద్రారెడ్డి, వాసుదేవరెడ్డి, మహిపాల్ రెడ్డి, దయాకర్ రెడ్డి, రాంరెడ్డి, శేషురెడ్డి, ఇంద్రసేనారెడ్డి, క్రిష్ణారెడ్డి, ప్రభాకర్, మల్లేష్, బాలరాజ్, సుధాకర్, సందీప్, కిరణ్, శ్రీనివాస్, యాదగిరి, రవి, చెన్నప్ రెడ్డి, పాల్గొన్నారు.



## వీ4యు ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగా రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :** వి4యు ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ చైర్మన్ నివాసంలో ఏర్పాటు చసిన కార్యక్రమంలో వీ4యు ఫౌండేషన్ చైర్మన్ పీ.వినోద్ కుమార్ ఆధ్వర్యంలో అమీన్ పూర్ మున్సిపల్ సిబ్బందికి సుమారు లక్ష రూపాయలు విలువచేసే పరికరాలను అందజేశారు. వాటర్ ఫీల్డ్ బ్యారియర్, సేఫ్టీ కోన్స్, గం బూట్స్, ప్లాస్టిక్ చైన్స్, రిఫ్లెక్టివ్ జాకెట్, హ్యాండ్ గ్లౌజ్ లను మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, స్థానిక కౌన్సిలర్లతో కలిసి చైర్మన్ పాండురంగారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వీ4యు ఫౌండేషన్ చైర్మన్ వినోద్ అభినందించారు, సుమారు లక్ష రూపాయల విలువ చేసే పరికరాలను మున్సిపల్ సిబ్బందికి అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మాకు ఎంతో సంతోషంగా ఉంది వారి ఫౌండేషన్ తరపునుంచి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్లు బాసెట్టి కృష్ణ, బిజిలి రాజు, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, బిఆర్ఎస్ నాయకులు, ఉపేందర్ రెడ్డి, చంద్రశేఖర్, ప్రమోద్ రెడ్డి, గోపాల్, జగదీష్, మైపాల్ రెడ్డి, శ్రీరాములు, శ్రీధర్, సంగమేశ్వర్, రాజు, తిలక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.






## దొంగిలించిన ఫోన్లు రికవరీ

**బాధితులకు ఫోన్లు అందజేసిన జిల్లా ఎస్పీ రమణ కుమార్**

**పటాన్ చెరువిశాలభారతి:** పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగలు దొంగిలించిన 11 మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ ప్రత్యేక యాప్ ద్వారా రికవరీ చేశారు. బాధితులకు సోమవారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ రమణ కుమార్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న వారు వెంటనే సీఈఐఆర్ యాప్ లో మొబైల్ ఫోన్ యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలను నమోదు చేసిన ఈ యాప్ లో పోలీసులకు వివరాలు తెలుస్తాయని చెప్పారు. దొంగలించబడిన ఫోన్ లో సిమ్ కార్డు వేయగానే ఎవరు వాడుతున్నారో సులువుగా తెలుసుకుని ట్రేస్ అవుట్ చేసి మీ ఫోన్ మీకు అందజేస్తామని అన్నారు. ఈ యాప్ పై ప్రజలందరికి అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, సీఐ లాలునాయక్, బీడీఎల్ భానూర్ సీఐ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజానేత 'నీలం' మాకు ఆదర్శం.. ప్రజాసేవయే మా లక్ష్యం

- పేదలకు అండగా 'ఎన్ఎంఆర్' యువసేన
- పటాన్ చెరులో నిత్యావసరాల పంపిణి

**పటాన్ చెరు, విశాలభారతి:** బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్ నేతృత్వంలోని ఎన్ఎంఆర్ యువసేన పేదలకు అండగా నిలిచింది. భారీ వర్షాలకు ఇండ్లు మునిగి దిక్కు తోచని స్థితిలో ఉన్న నిరాశ్రయులకు నీలం మధు సహకారంతో ఎన్ఎంఆర్ యువసేన అధ్వర్యంలో నిత్యవసర సరుకులను అందజేశారు. పటాన్ చెరు పట్టణంలోని హనుమాన్ దేవాలయం వద్ద నివసిస్తున్న ముహమ్మద్ పాష అనే క్యాన్సర్ రోగికి నిత్యవసర వస్తువులు అందజేశారు. ప్రమాదానికి గురైన ఎంజీ రోడ్డులో నివసిస్తున్న శివ ప్రసాద్ కు, బండ్లగూడలోని వివిధ కాలనీలలో వర్షంతో ముంపుకు గురైన దాదాపు 80 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణి చేసి సాయంగా నిలిచారు. ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధు ముదిరాజ్ తమకు మార్గదర్శి అని, ఆయన సహకారం, స్ఫూర్తితో సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తెలిపారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుంటామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు సడబోయిన లక్ష్మి, సడబోయిన పాండు, సాయి రాజు, శ్రీకాంత్, భరత్, నరసింహ, నీరుడి మౌనిక, మట్టెల లక్ష్మి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.








## నెట్టా డిసౌజాకు స్వాగతం పలికిన కాట సుధా

**పటాన్ చెరువిశాలభారతి :** మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు నెట్టా డిసౌజాకు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ స్వాగతం పలికారు. మంగళవారం గాంధీ భవన్లో జరిగే ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు నెట్టా డిసౌజా హైదరాబాదుకు వచ్చారు. ఈ సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావుతో కలిసి కాట సుధ ఆమెకు శాలువా కప్పి స్వాగతం పలికారు. అక్కడి నుండి నెట్టా డిసౌజాతో కలిసి గాంధీ భవన్ చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ కౌన్సిలర్లు సునీత, లావణ్య శశిధర్ రెడ్డి, ఇస్నాపూర్ ఉపసర్పంచ్ శోభా కృష్ణరెడ్డి, కాంగ్రెస్ మహిళా నాయకురాలు స్వాతి రాధాకృష్ణ, బండ్లగూడ మాజీ సర్పంచ్ జయమ్మ, శ్రీలత రమేష్ పాల్గొన్నారు.



# బీరప్పకు ఘనంగా బోనాలు

**బోడుప్పల్,విశాలభారతి:**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో ఆదివారం రోజున కురుమ, గొల్ల, బీరప్ప దేవాలయం లో మొదటిసారి డోల్ల తో ఒగ్గు పాటలతో బోనాలు తో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని బోనాల సంబరాలు చేసుకున్నారు. తర్వాత పసర్ పండుగ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ వాసూరి ఉప్పలయ్య, సారే కురుమ, బొమ్మెర మధు, పెద్ద గొల్ల మధు, జెన్న.ధర్మయ్య కురుమ, బండ బీరయ్య, యువ నాయకులు జెన్న.రాజు, జోగు మల్లయ్య, కెమిడి రాములు, మరాఠీ వెంకటేష్, బండ శ్రీశైలం, వాసురి చిన్న యాదగిరి, మాల్ద కిష్టయ్య, సానిక శేశి, దయ్యాల మహేష్, వాసురి రాము,జెన్న నాగరాజు, బండ శివ, సిద్దు లింగం, బొమ్మెర పరశురాం, నకిర్త సోమన్న, కురుమ సంఘం నాయకులు, యువ నాయకులు మహిళ సోదరి మణులు తదితరులు పాల్గొన్నారు.







# పెచ్చులుడుతున్న అంగన్వాడి భవనం

**-శిధిలావస్థలో అంగన్వాడి భవనాలు**

**మునగాల,విశాలభారతి:** మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలోని నెంబర్ 2 అంగన్వాడి స్కూల్ భవనం వర్షాకాలం వస్తే పైకప్పు మొత్తం తేమ పేరుకొని పెచ్చులూడే ప్రమాదంగా ఏర్పడుతుందని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి అన్నారు. అంగన్వాడిలో 2నుండి 5 సంవత్సరాల పిల్లలు స్కూలుకు వచ్చి వెళ్తూ ఉంటారు అలాంటి పిల్లలు ఉండే అంగన్వాడీలో సమస్యలు నిలయంగా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా అనేక అంగన్వాడి సెంటర్లో స్వంత భవనాలు లేక అద్దె భవనాలలో కొనసాగుతున్న పరిస్థితి నెలకొంది. స్వంత భవనాలు ఉన్న శిథిలావస్థలో చేరి ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితిలో ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ సెంటర్లను మరమ్మతులు చేయించి చిన్నారులను కాపాడాలని వారు కోరారు.





## ఉత్తమ జర్నలిస్ట్ శ్రీనివాస్ ను సన్మానించిన సి. ఐ. రాజశేఖర్

**రామన్నపేట విశాలభారతి:**యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఏటెల్లి శ్రీనివాస్ ను సోమవారం అయన నివాసంలో సూర్యాపేట టౌన్ సిఐ. జి. రాజశేఖర్ శాలువాలతో సత్కరించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తిలో రాణిస్తూ ఉత్తమ జర్నలిస్టు అవార్డు పొందడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎం. డి. ఇబ్రహీం,కనతల శశిధర్ రెడ్డి, బూరుగు వెంకటేశం, మీర్జా హర్షద్ బేగ్, మహమ్మద్ గౌస్, శివరాత్రి రమేష్, బోయపల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు షాక్

- కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు
- కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు
- టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్.

మేడిపల్లి,విశాలభారతి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో యువత ఉద్యోగాలు, నూతన పరిశ్రమల ఏర్పాటు, స్వయం ఉపాధి అవకాశాలు లేక విసిగి వేజారారని, ప్రజల పక్షాన పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీ వైపు యువత చూస్తుందని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన దాదాపు 200 మంది యువకులు టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలోయువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం తరుణ్ గౌడ్ గారు, మేడ్చల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్,పోచారం మున్సిపాలిటీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పుగల ప్రశాంత్, పోచారం మున్సిపాలిటీ s.c సెల్ అధ్యక్షులు రాజు జవహర్ నగర్ సీనియర్ నాయకులు సదానంద్, కన్నయ్య రాజు,కాయిత రాజు యాదవ్, రజిత, సుగుణ,ధనమ్మ, జవహర్ నగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త కొండ వేణు, ఉపాధ్యక్షులు మాట్ల శ్రీను, మంద ఆనంద్, ప్రధాన కార్యదర్శి శ్రవణ్, కార్యదర్శి రాజు యాదవ్, జవహర్ నగర్ బీసీ సెల్ అధ్యక్షులు సుమన్, s.c సెల్ అధ్యక్షులు దోయ శ్రీను,మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ రేసు లక్ష్మి,చింతల సరిత,జవహర్ నగర్ మహిళా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జోగి సునీత, ప్రమీల యూత్ నాయకులు అజయ్, సోమేశ్, రాజశేఖర్, సాయి, మధు, రవి ,అనిల్, ఇస్సాక్, కార్తీక్,అజయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు





# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు మంత్రి వేముల భరోసా

**- 2.50 లక్షల ఎల్వోసి అందజేత**

**బాల్కొండ,విశాలభారతి:** అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు మంత్రి వేముల భరోసా ఇచ్చారు.బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం దోన్కల్ గ్రామానికి చెందిన బి. భూదేవి బ్రెయిన్ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతుంది.ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో మెరుగైన చికిత్స కొరకు రూ.2.50 లక్షల ఎల్వోసి మంజూరు చేయించారు.అ కాపీని కుటుంబ సభ్యులకు మంత్రి సోమవారం హైదరాబాద్ లో అందజేశారు.నిరుపేదలమైన మాకు మెరుగైన వైద్య చికిత్స కొరకు 2లక్షల 50వేల రూపాయల ఎల్వోసి మంత్రి మంజూరు చేశారని, ప్రశాంత్ రెడ్డి మేలు మర్చి పోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలియజేసారు.



# మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం జిల్లా యూత్ కార్యదర్శిగా గడ్డం అనిల్ గౌడ్

**విశాలభారతి,సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయి గ్రామంలో గత కొద్దికాలంగా గీతా కార్మికుల హక్కుల పట్ల అలుపెరుగని పోరాటం చేస్తూ జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ గీత కార్మిక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆ సమస్య పరిష్కారంలో తనదైన శైలిలో ముందుకు దూసుకు వెళ్తున్న గడ్డం అనిల్ గౌడ్ ను సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం జిల్లా యూత్ కార్యదర్శిగా గడ్డం అనిల్ గౌడ్ ని నియమించడం జరిగిందన్నారు.తనపై నమ్మకం ఉంచి జిల్లా యూత్ కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు వేగోళం శంకర్ గౌడ్, రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు మహేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి రావుల రాజు గౌడ్ లకు కృతజ్ఞతల తెలిపారు.



# జంగమ సమాజాన్ని ఆదుకోవాలి

- తెలంగాణ జంగమ సమాజం రాష్ట్ర అధ్యక్షులు విశ్వేశ్వరయ్య.

**ముషీరాబాద్,విశాలభారతి:** రాష్ట్రంలో జంగమ సమాజం చాలా వెనకబడి ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారిని ఆదుకోవాలని తెలంగాణ జంగమ సమాజం రాష్ట్ర అధ్యక్షులు విశ్వేశ్వరయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర జంగమ సమాజం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గ్రేట్ హైదరాబాద్ నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నూతన అధ్యక్షులుగా జే భద్రేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా ఎం మెర్రి స్వామి, కోశాధికారిగా బి విశ్వనాథం ఎన్నికయ్యారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ జంగమ సమాజానికి సంక్షేమ పథకాలు అందించి, సబ్సిడీ రుణాలతోపాటు కులవృత్తులకు ఇచ్చిన మాదిరిగా లక్ష రూపాయలు ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా ఆర్థికంగా వెనుకబడిన జంగమ సమాజానికి ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివకుమార్, ఉపాధ్యక్షులు వి నాగభూషణం, కోశాధికారి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.




# పెన్షన్ పెంచి ఇయ్యాలి

- ధరలు పెరుగుతున్నాయి పెన్షన్ పెరగలే...
- బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ పెన్షనర్స్ డిమాండ్.
- పెన్షన్ ఆఫీస్ దగ్గర నిరసన..

**ముషీరాబాద్,విశాల భారతి:** పెరిగిన ధరలకు అనుగుణంగా 15% ఫిట్మెంట్ పేచ్చి పెన్షన్ రివిజన్ చేయాలని బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ పెన్షనర్స్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కవాడిగూడలోని సీసీఏ పెన్షన్ ఆఫీస్ కార్యాలయం వద్ద వివిధ సంఘాల ఆధ్వర్యంలో రిటైర్డ్ పెన్షనర్స్ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు డి శంకర్, గోలి రమేష్, రామచంద్రుడు, జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 2017 నుండి పెన్షన్ రివిజన్ చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్స్ సవరణ బిక్ష కాదని.. హక్కు అని పెన్షన్ రివిజన్ సాధించుకునే అంతవరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మోహన్ దాస్, పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్, శాస్త్రి, వీవీఎస్, ఎన్ఎస్ మూర్తి, సత్యనారాయణ, మల్లేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ముంపు ప్రాంతాన్ని సందర్శించిన టిడిపి నాయకులు

**మణుగూరు,విశాల భారతి :**
మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని వరద ముంపు ప్రాంతమైన చినరావిగూడెంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా ప్రజలు త్రాగునీరు, వీధిలైట్లు,సరైన రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నామని పునరావాస కేంద్రాల నుంచి ఇంటికి వచ్చాక కనీసం మమ్మల్ని ఎవరు వచ్చి చూడలేదన్నారు. మున్సిపాలిటీ వల్ల పేద ప్రజల మైనటువంటి మేము నష్టపోతున్నామని దూరంగా ఉన్నటువంటి మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడంలేదని చినరావిగూడెం ప్రజలు మొర పెట్టుకున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ చిన్నరావిగూడెం లోని సమస్యలు పరిష్కరించాలని ,పరిష్కరించే దిశగా ప్రభుత్వం సంబంధిత అధికారులపై ఒత్తిడి తెస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చందా మధు, తెలుగుదేశం పార్టీ నాయకురాలు సమితి సింగారం సర్పంచ్ బచ్చల భారతి ,మహబూబాబాద్ పార్లమెంట్ రైతు అధ్యక్షులు కూచిపూడి బాబు ,సీనియర్ నాయకులు పసునూరి కృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేదరమెట్ల శ్రీనివాసరావు, నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు ధర్మరాజుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# వసతి గృహాల్లో హెల్త్ క్యాంప్

**మణుగూరు, విశాల భారతి :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మణుగూరు పరిధిలో గల అశోక్ నగర్ లో బాలికల వసతి గృహంలో సోమవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. బాలికలు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని,తడి దుస్తులు ధరించరాదని,పరిశుభ్రత గల సానిటరీ నాప్కిన్స్ ఉపయోగించాలని సూచించారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని,బ్లీచింగ్ చేయించాలని డా. శివ కుమార్ వార్డెన్ కు సూచించారు.నీరు నిల్వ ప్రదేశాల్లో యాంటీ లార్వా చేయించారు. తదుపరి ఆదర్శనగర్ అంగన్వాడీ కేంద్రం నందు హెల్త్ క్యాంప్ ను నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, రవి,హిమబిందు , విజయ , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది

**టీపీసీసీ సభ్యులు డాక్టర్ చందా సంతోష్**

**కరకగూడెం, విశాల భారతి :** పినపాక నియోజకవర్గంలో రేగా కాంతారావు పూర్తిగా విఫలమయ్యాడని పినపాక నియోజకవర్గం టిపిసిసి సభ్యులు డాక్టర్ చందా సంతోష్ గాటైన వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గంలో పరిపాలనంత కూడా అవినీతిమయం అయిందని ఎక్కడ చూసినా భూకబ్జాలు, ఇసుక మాఫియా, లక్కర్ మాఫియా ఇవి తప్పితే వేరే ఆలోచన లేని విధంగా పరిపాలన సాగిస్తున్నాడని ఆరోపించారు. పినపాక అభివృద్ధి గురించి జరిగిన చర్చల్లో సమాధానం చెప్పకుండా పారిపోయిన పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు.రేగ కాంతరావు చేసిన అభివృద్ధి శూన్యమని గత ప్రభుత్వాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశారో అవన్నీ కూడా జీవోలుగా మార్చి నేను అభివృద్ధి చేశానని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని అన్నారు. ఆయన స్వంత మండలం కరకగూడెంలో అభివృద్ధి శూన్యమని అక్కడున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇంతవరకు ప్రారంభించలేకపోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కట్టిన మినీ స్టేడియంను కూడా ఇప్పటివరకు వినియోగంలోకి తీసుకురాలేకపోయాడని తెలిపారు.కరకగూడెం నుండి గుండాల వరకు కరకగూడెం నుండి మర్కోడు,ఆళ్లపల్లి వరకు రోడ్లను పూర్తి చేయలేని దయనీయస్థితిలో కాంతారావు ఉన్నాడని తెలిపారు. కాంతరావు పరిపాలనలో ఏమి అభివృద్ధి జరిగింది , చుట్టూ ఉన్న గుంపు సంపాదన తప్పితే వేరే ఆలోచన లేదన్నారు. పోడు భూముల పట్టాలు 100 పడకల ఆసుపత్రి గురించి రోడ్డెక్కి ధర్నాలు చేస్తే అరకొరగా వైద్యం అందుతుందన్నారు. పూర్తి స్థాయిలో వైద్యులు లేరని సిబ్బంది లేరని ఏదైనా ప్రమాదం జరిగితే వైద్యం అందివ్వడానికి వైద్యులు లేరని ఆరోపించారు.ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని వారు తెలిపారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

**తుర్కయంజాల్, విశాలభారతి:** ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నీరు కలుషితమై సీజనల్ వ్యాధులు ప్రబలమే ప్రమాదం ఉందని,ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ సూచించారు. పారిశుధ్య విభాగం సిబ్బందితో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి తెలియజేశారు. ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటినే తాగాలని, నీరు అపరిశుభ్రంగా కాకుండా చూసుకోవాలన్నారు. ఇంటింటా చెత్త సేకరణ క్రమం తప్పకుండా చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చాలని, అత్యవసరం ఉన్నవారు మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించాలన్నారు. సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వంటి వైరల్ జ్వరాలు ప్రబలే అవకాశమున్నందున దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. లోతట్టు ప్రాంతాలలో, ఖాళీకుండీలలో, పాతటైర్లలో నీరు నిలువకాకుండా చూసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని, దోమ లార్వాలను నివారించే రసాయనాలను, బ్లీచింగ్ పౌడర్ వాడాలని సిబ్బందికి తెలియజెప్పారు. త్వరలో వైద్య విభాగ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నరసింహులు, శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ భానుమతి పలువురు జవాన్లు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితతో గ్లోబల్ లాజిక్ సంస్థ ప్రతినిధుల భేటి..



**నిజామాబాద్ బ్యూరో,విశాల భారతి:** ఇటీవల ప్రారంభమైన నిజామాబాద్ ఐటీ హబ్ లో కంపెనీని స్థాపించాలని అంతర్జాతీయంగా పేరొందిన ప్రముఖ హిటాచీ గ్రూపు సబ్సిడరీ సంస్థ గ్లోబల్ లాజిక్ కు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆ సంస్థ వైస్ ప్రెసిడెంట్ గురు కమకొలను, కంటెంట్ ఇంజనీరింగ్ విభాగం వైస్ ప్రెసిడెంట్ కృష్ణ మోహన్ వీరవల్లి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో హైదరాబాద్ లో భేటీ అయ్యారు. కవిత విజ్ఞప్తిని పరిగణించిన ఆ కంపెనీ ప్రతినిధులు సానుకూలం గా స్పందించారు. నిజామాబాద్ ఐటీ హబ్ గురించి సుదీర్ఘంగా చర్చించారు. అక్కడి రవాణా, నీరు, విద్యుత్తు వంటి సౌకర్యాలతో పాటు శాంతి భద్రత గురించి కంపెనీ ప్రతినిధులకు కవిత వివరించారు. రవాణా సౌకర్యం విషయంలో ఆర్టీసీ బస్సులను ఐటీ హబ్ వరకు వేయించడానికి కృషి చేస్తానని బాజిరెడ్డి గోవర్ధన్ స్పష్టం చేశారు. నిజామాబాద్ లో తాము కల్పించే ఉద్యోగాల్లో మహిళలకు పెద్దపీట వేస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో కంపెనీని తెలంగాణలోని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తామని పేర్కొన్నారు. మంగళవారం నాడు కంపెనీ ప్రతినిధులు నిజామాబాద్ ఐటీహబ్ ను సందర్శించనున్నారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో ప్రధాన కార్యాలయం కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న గ్లోబల్ లాజిక్ సంస్థకు హైదరాబాద్ లో రెండు క్యాంపస్ లు ఉన్నాయి. గచ్చిబౌలి, జూబ్లీహిల్స్ లో వారి కంపెనీలో ప్రస్తుతం దాదాపు 3 వేల మంది పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ ఐటీహబ్ లో కంపెనీని ఏర్పాటు చేయాలని తాను చేసిన విజ్ఞప్తికి గ్లోబల్ లాజిక్ కంపెనీ ప్రతినిధులు సానుకూలం గా స్పందించడం సంతోషంగా ఉందని చెప్పారు. యువతకు స్థానికంగానే ఉద్యోగావకాలు కల్పించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్, ఐటీ మంత్రి కేటీఆర్ అన్ని జిల్లాల్లో ఐటీ హబ్ లను ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేసి అమలు చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్ దార్శనికతకు ఇదే నిదర్శనమని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ఐటీ హబ్ లో ఏర్పాటు చేయబో యే కంపెనీలకు అన్ని సౌకర్యా లను కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులో నిజామాబాద్ లో మరిన్ని కంపెనీలు ఏర్పాటు అవుతాయని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. స్థానిక యువత ఈ అవకాశాలను ఉపయోగించు కోవాలని కవిత కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, షకీల్ ఆమెర్, బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేశ్ బిగాల గుప్తా కూడా పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి బీఎస్పీ మద్దతు

**బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష**




**పెద్దపల్లి,విశాలభారతి:** పెద్దపల్లి పట్టణంలో గత 27 రోజుల నుండి గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారం చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి ఉష మద్దతు తెలుపుతూ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రంలో చీమచిటుక్కుమన్నా పోలీసు నిఘాతో తెలుసుకునే కేసీఆర్ కు గడిచిన 27 రోజులుగా 50 వేల మంది రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు రోడ్లపై నిరవధిక సమ్మె చేస్తున్నా ఈ ప్రభుత్వం వీరి గోడు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సెక్రటేరియట్కు రాకుండానే నెలకు ₹ 3,36,000 జీతం తీసుకుంటున్న కేసీఆర్ కు నిత్యం శ్రమదోపిడీకి గురవుతున్న వేలాదిమంది కార్మికులకు మాత్రం సరైన వేతనాలు చెల్లించడంలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కార్మికుల ఓట్ల కోసం అనేక హామీలు గుప్పిస్తారని, వాటిని నమ్మి ఆధిపత్య పార్టీలకు ఓట్లు వేసి మోసపోవద్దన్నారు. బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ,మున్సిపాలిటీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో AITUC జిల్లా కార్యదర్శి ముత్యం రావు,AITUC సభ్యులు మరియు బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్ మొలుమూరి చంద్రశేఖర్, జిల్లా మహిళా కన్వీనర్ పూరెళ్ల స్వప్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరికిల్ల రాజనర్సయ్య , జిల్లా కోశాధికారి గడ్డం శేషాద్రి, మంతిని అసెంబ్లీ ఇంచార్జ్ జనగామ రవికుమార్, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, అసెంబ్లీ ఉపాధ్యక్షులు నార్ల గోపాల్ యాదవ్, అసెంబ్లీ ప్రధానకార్యదర్శి సాతురి అనిల్, కోశాధికారి ఎండి రియాజ్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు రామిల్ల శారద, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి అజీమ్, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాలు,మీడియా సంస్థలపై ఆంక్షలు విధించే హక్కు విద్యాశాఖ అధికారి దేవసేనకు లేదు

**పిడిఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ దేవేందర్**




**మహబూబాబాద్ ,బయ్యారం విశాల భారతి:** రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థ ల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థి సంఘాలు మీడియా వ్యవస్థలు బయటకు తీస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ అధికారిని దేవసేన విద్యార్థి,స్వచ్ఛంద మీడియా సంస్థలపై అనాధికార నిషేధాన్ని,ఆంక్షలు విధించి అమలు చేయడం అప్రజా స్వామీకమని,ఇలాంటి నిర్ణయాలు తీసుకునే హక్కు దేవసేనకు లేదని పిడిఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ దేవేందర్ అగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమవారం బయ్యారం మండలంలోని ముస్తఫా నగర్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్.యు) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. భానోత్ దేవేందర్ మాట్లాడుతూ తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో హైస్కూల్ స్థాయి నుంచి యూనివర్సిటీల వరకు ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా సంక్షోభంలోకి కూరుకపోయిందన్నారు.విద్యారంగంలో పేరుకపోయిన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకవస్తున్న విద్యార్థి సంఘాలు,స్వచ్ఛందసంస్థలు మీడియాను విద్యాసంస్థల్లోకి రానీయకుండా విద్యాశాఖ అధికారులచే అణధికారిక ఆంక్షలు విధించడం కేసీఆర్ ప్రభుత్వ నిరంకుశ ,అప్రజా స్వామిక పాలనకు నిదర్శనమ ని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో గణేష్, ప్రవీణ్ ,మహేందర్,జైపాల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవిందుకు బిజెపి నాయకుల నిరసన సెగ

**అయోమయంలో జిల్లా బిజెపి క్యాడర్**



**నిజామాబాద్ బ్యూరో,విశాల భారతి:** నిజామాబాద్ జిల్లా బీజేపీ కార్యాలయం వద్ద హై టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎంపీ అర్వింద్కు వ్యతిరేకంగా బీజేపీ జిల్లా కార్యాలయాన్ని బీజేపీ నేతలు ముట్టడించారు. ఎలాంటి సమాచారం లేకుండా మండల అధ్యక్షులను ఎలా తొలగిస్తారని నేతలు తెలిపారు. సేవ్ బీజేపీ అంటూ ఫకార్డులను ప్రదర్శించా రు. ఢిల్లీలో కూడా ఆందోళన చేపడతామని, నడ్డా దృష్టికి సమస్యను తీసుకెళ్తామని బీజేపీ నేతలు తెలిపారు. నాలుగు సెగ్మెంట్లలో సరైన కారణం లేకుం డానే తమను తొలగించడం ఏంటని మాజీ మండలాధ్యక్షులు ఎంపీ తీరుపై ఫైర్ అయ్యారు. ఇటీవల తొలగించిన 13 మండలా లకు చెందిన మండలాధ్యక్షులు జిల్లా పార్టీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. బాల్కొండ, బోధన్, ఆర్మూర్‌కు నియోజకవర్గాలకు చెందిన మండల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎంపీ అర్వింద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు బస్వా లక్ష్మీ నర్సయ్య, రాష్ట్ర కార్యనిర్వాక సభ్యులు పల్లె గంగారెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. పార్టీ కార్యాలయంలో బీజెవైఎం సమావేశం నడుస్తుండగా తీవ్ర ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకోవడం గమనార్హం. ఆందోళన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పార్టీ అధ్యక్షుడు బస్వా లక్ష్మీ నర్సయ్యను ఫోన్‌లో సంప్రదించగా ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిరసన బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి రుయ్యడి రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఈ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడి పనిచేసే బీజేపీ పార్టీని నమ్ముకున్న వారికి పదవుల నుంచి తొలగించడం ఎంతవరకు సమంజసం అని ఫైర్ అయ్యారు. కేవలం భజన పరులకు మాత్రమే మండల అధ్యక్షులుగా నియమిం చడం సరికాదన్నారు. గ్రామస్థాయి లో బూత్ లెవెల్ కమిటీలు ఏర్పాటు చేసి మండల అధ్యక్షులు పని చేయకపోతే, అవినీతి పాల్పడితే విచారణ జరిపి తొలగించాలన్నారు. కేవలం భజన పరులకు మాత్రమే అధ్యక్షులుగా ఎన్నుకోవడం ఏంటని ప్రశ్నించారు. బీజేపీ జెండా మోసే వారికి అన్యాయం చేసి, జై అరవింద్ అన్న వాళ్లకు పదవులు ఇస్తున్నారన్నారు. జై బీజేపీ అన్న వాళ్లకు పదవుల నుంచి తీసివేయడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర స్థాయిలో, ఎంపీ అరవింద్‌ను ఇదే విషయమై అడగగా మాకు తెలియకుండానే నియామకాలు చేశారని చెబుతున్నారని మండిపడ్డారు. పార్టీని నమ్ముకొని పార్టీ జెండా మోసిన నిజమైన బీజేపీ కార్యకర్తలను మండల అధ్యక్షులుగా నియమించాలని లేదంటే ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ నిరసనలో 13 మండలాల అధ్యక్షులు, నియోజకవర్గం ఇన్ ఛార్జిలు తదితరులు పాల్గొన్నారు.



## పార్టీ తరుపున పిల్లలను ఆదుకుంటాం

**నర్సింహులపేటవిశాలభారతి:** మహబూబాబాద్ జిల్లాలోని నర్సింహులపేట మండలం నర్సింహపురంబంజార లాలితాండలో ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయి అనాదలైన పిల్లలను కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ స్టేట్ వైస్ చైర్మన్,డోర్నకల్ పీసీసీ మెంబర్ మాలోత్ నెహ్రూనాయక్ కలసి భరోసా కల్పించారు.ఏడాది క్రితం కిడ్నీ ఫెయిల్ అయి తల్లి మృతి చెందగా 10రోజుల క్రితం తండ్రి కూడా కిడ్నీ ఫెయిల్ అయి చనిపోయాడు. దీంతో విషయం తెలుసుకున్న నెహ్రూనాయక్ అనాదలైన హరిప్రసాద్,జీవన్ లను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. పార్టీ తరుపున ప్రత్యేకంగా ఆదుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా లీడర్లు మెరుగు సత్యనారాయణ,మాలోత్ భూపాల్ సింగ్,లాలూ నాయక్,మండల మహిళ అధ్యక్షురాలు గుగులోత్ లలిత,గుగులోత్ రవి,నవీన్, దేవ్ సింగ్ పాల్గొన్నారు.



## పాఠ్య పుస్తకాల పంపిణీ

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్‌గల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సోమవారం భీమ్‌గల్ మున్సిపల్ చైర్ పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలను అందజేయడం జరుగుతుందన్నారు.ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకొని ఉన్నంత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులకు తొలిమెట్టు ఇంటర్మీడియట్ అని అన్నారు.విద్యార్థులంతా బాగా చదువుకొని కాలేజీని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉంచాలని అన్నారు.గత ప్రభుత్వాలు ఎప్పుడు కూడా విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందించలేదన్నారు.ఉన్నంత విద్య కోసం విదేశాలకు వెళ్లే వారికి కూడా తెలంగాణ ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. జూనియర్ కాలేజీలో ఉండే అధ్యాపక బృందం కూడా చాలా బాగుందని ప్రసంసించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సతీష్ గౌడ్,బోదిరె నర్సయ్య,నాయకులు మల్లెల ప్రసాద్,కళాశాల ప్రిన్సిపల్ చిరంజీవి,అధ్యాపకులు కృష్ణదాస్ పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీని విమర్శించడం సిగ్గు చేటు

**కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక**

**కరకగూడెం, విశాల భారతి :** నాలుగున్నర ఏళ్లల్లో ప్రజలను పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న ర్యాలీలు,నిరసనలు,యాత్రలతో ప్రజలకు చేసేది ఏమిలేదని,మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ ఆధికారంలోకి వస్తుందని కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక అన్నారు.ఈ సందర్భంగా సోమవారం కరకగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షులు రావుల సోమయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయంలో ప్రజలకు చేసింది శూన్యమని,పినపాక నియోజకవర్గ ప్రజల బాగోగులు,అభివృద్ధి,ప్రజా సంక్షేమ కోసం కేసిఆర్ నాయకత్వంలో పార్టీలో చేరి,పినపాక నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దిన ఘనత రేగా కాంతారావు అని,నిరంతరం ప్రజల మధ్యల ఉంటు ప్రజల సాధక బాధలు తెలిసిన నాయకుడు అని,ప్రజా అభివృద్ధి లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు.. కరోనా కష్టకాలంలో కూడా అనునిత్యం ప్రజలకు ధైర్యాన్ని ఇస్తూ,కరోనా బాధితులకు,పారిశుధ్య,వృద్ధులకు, వికలాంగులకు,ఆటో కార్మికులకు అనేక వర్గాలకు సహాయ సహకారాలు అందించిన ఏకైక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తాతరని,పినపాక గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ కొమరం రాంబాబు,మండల కో ఆప్షన్ సభ్యులు సోందుపాష,పార్టీ మండల ఉపాధ్యక్షులు పోగు వెంకటేశ్వర్లు ,సర్పంచులు పాయం నర్సింహారావు,కొమరం విశ్వనాథం, పోలెబోయిన నర్సింహారావు,చొప్పాల ఉప సర్పంచు బోడ ప్రశాంత్,యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్ కుమార్,సోషల్ మీడియా ప్రెసిడెంట్ చిట్టిమల్ల ప్రవీణ్,యలగొండ శ్రీను,మైత వసంత రావు,యలగొండ వెంకట్,కొండగొర్ల నరసింహారావు,బోడ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు..

## అంగరంగ వైభవంగా తీజ్ పండుగ వేడుకలు





**అశ్వాపురం,విశాల భారతి :** అశ్వాపురం మండల పరిధిలోనీ కళ్యాణపురం పంచాయతీలో గల పిచ్చుకల తండా గ్రామంలో అంగరంగ వైభవంగా బంజారా పండుగను కన్నుల విందుగా నిర్వహించారు. బంజారాల ఆరాధ్య దైవమైన మేరమ్మ తల్లికి ప్రతీకగా తీజ్ పండుగను ప్రతి సంవత్సరం బంజారాలు చేసే పంట పొలాల పనిలో శుభం కలగాలని ఒక బుట్టలో కొంచెం మట్టి తీసుకొని దాంట్లో విత్తనాలు వేసి బంజారా ఆడ బిడ్డలు ప్రతి రోజు ఆ విత్తనాలు మొలకెత్తే విధంగా నీళ్లు పోస్తూ జాగ్రత్త చేసి కొన్ని రోజుల్లో ఆ విత్తనాలు మొలసిన తరువాత మొలకెత్తిన విత్తనాల బుట్టను ఆడపిల్ల తలపై మోస్తూ బంజారాల సంప్రదాయంలో నృత్యాలు చేస్తూ ఉత్సవంగా తీసుకుని వెళ్లి నదిలో వదిలి ఈ పండుగను పూర్తి చేస్తారు అని చెప్పుకుంటున్నారు. బంజారా ఆడబిడ్డలను ఈ పండగలో ముఖ్యపాత్ర వహించే విధంగా బంజారా సాంప్రదాయంలో నిర్వహించడం ఈ పండుగ ప్రత్యేకత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతన కమిటీ

- అధ్యక్షునిగా శ్యామల శ్రీనివాస్.
- అభినందించిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి..

**మేడిపల్లి,విశాలభారతి:**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి డివిజన్ కమలానగర్ లో యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతన కమిటీనీ ఆదివారం ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సోమవారం మేయర్ క్యాంప్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డిని మర్యాద పూర్వకంగా నూతన కమిటీ సభ్యులు కలిసారు.యువ చైతన్య ఫ్రెండ్స్ అధ్యక్షుడునిగా శ్యామల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కేతవత్ రామ్ నాయక్,ఉపాధ్యక్షులు సుంకు నితిన్,కేతవత్ శ్రీను నాయక్,పబ్బతి వెంకటేష్,కోశాధికారిగా కేశెట్టి కిషోర్,ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ధరావత్ వెంకటేష్,కేతవత్ వినోద్ లు నియమితులు అయ్యారు.ఈ కార్యక్రమంలో శ్యామల సాయిలు,శ్యామల నరసింహ,శ్రీనివాస్ రెడ్డి,ఏనుగు మనోరంజన్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షరాలు నిర్మల,యువ నాయకులు ప్రభు,పన్నాబాయ్,ప్రశాంత్,ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు రమేష్,సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మన్ పహాడ్ రైస్ మిల్లును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య

**దేవరుప్పుల ,విశాల భారతి:** మండల పరిధిలోని మన్ పహాడ్ గ్రామంలోని రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖరీఫ్ 202223 కి సంబంధించి దిగుమతి అయిన దాన్యం వివరాలు అడిగి తెలుసుకున్నారు. సి.యం. ఆర్. బియ్యం రోజు వారి టార్గెట్ ప్రకారం ప్రభుత్వానికి పంపాల్సిందిగా ఆదేశించారు. లేని యెడల తగు చర్యలు తీసుకుంటామన్నారు. డిసిఎస్ఓ యం. రోజా రాణి,డి.యం. సివిల్ సప్లై సంధ్య రాణి, శ్రీనివాస్, దేవా, డి.టి పౌరసరఫరాల శాఖ రవీందర్ తహసిల్దార్, మిల్లర్లు సత్యనారాయణ, కిరణ్ రెడ్డి,వెంకటేష్ పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మేడి ప్రియదర్శిని**

**చిట్యాల,విశాలభారతి:** పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను, సమస్యలను పరిష్కరించాలని బి.ఎస్.పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. సోమవారం కార్మికులు ర్యాలీగా వెళ్లి చిట్యాల రెవిన్యూ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అనంతరం ప్రియదర్శిని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 17డిమాండ్లను పరిష్కరించడం లేదని కనీస వేతనం రూ.19వేలు ఇవ్వాలని, ప్రతినెలా కార్మికుల ఖాతాల్లో వేతనాలు వేయాలన్నారు. అనంతరం తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు పవిరాల నర్సింహా యాదవ్, చిట్యాల మండల అధ్యక్షులు గ్యార శేఖర్, మండల అడ్వైజర్ జిట్ట నరసింహారాజ్, మాచర్ల యాదగిరి, పంచాయతీ రాజ్ వివిధ గ్రామాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది

**ఝాన్సీ రెడ్డిని కలిసిన ఓయూ జేఏసీ నాయకులు పృథ్వి రెడ్డి**

**దేవరుప్పుల విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి హనుమండ్ల ఝాన్సీ రెడ్డిని తన నివాసంలో ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు ఇప్ప పృథ్వీరెడ్డి ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా
పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం,నియోజకవర్గంలో ఎర్రబెల్లి ప్రజా వ్యతిరేక విధానాలు,అక్రమాలు, ప్రజలను బెదిరించే ధోరణులు తదితర అనేక విషయాలు కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ తప్పక అధికారంలోకి వస్తుందన్నారు. రాగానే అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందని.. అధికారంలోకి రాగానే 500 రూపాయలకే వంట గ్యాసు, రెండు లక్షల రూపాయల ఏక కాల ఋణ మాఫీ, మహిళలకు పావలా వడ్డీకే రుణాలు ఇస్తామన్నారు. విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్సుమెంట్, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి తదితర అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెడతామని చెప్పారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులూ తాళ్లపెల్లి వేణు,తూడి రాజు, పాల్గొన్నారు.

## కోడిపుంజుల వాగుపై చప్టా నా? బ్రిడ్జినా ?

- సింగరేణి జిఎ స్పందించాలి
- బి.అయోధ్య
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



**మణుగూరు,విశాల భారతి :** మణుగూరు మండలం సమితి సింగారం పంచాయతీ పీవీ కాలనీ నుండి సింగరేణికి డ్యూటీలకు వెళ్లే ప్రధాన రహదారి కూనవరం రైల్వే గేట్ కోడిపుంజుల వాగు చెప్టా నిర్మాణం కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు చేపట్టాలని,పనులపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య డిమాండ్ చేశారు.

సోమవారం సిపిఐ బృందం చెప్టాని సందర్శించి అక్కడ వరద పట్టినటువంటి గ్రామస్తులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 90 లక్షల రూపాయల విలువతో చెప్టా నిర్మాణం పనులు చేపట్టి, నాసిరకం పనులతో సింగరేణి అధికారులు ముందస్తు ప్రణాళిక లేకుండా, ఇంజనీర్స్ ప్లానింగ్ లేకుండా ఇష్టానుసారంగా చేశారని, కాంట్రాక్టర్ కమిషన్లకు కక్కుర్తి పడి నాసిరకంతో పనులు కొనసాగించారన్నారు. దీని మూలంగా ఇటీవల కురిసిన వర్షాలకు బ్రిడ్జి బీటలు వారిందని ,అనేక మంది ఇల్లులు వరద ప్రభావంతో నీట మునిగే ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇండ్లలో నీళ్లు నిలిచి ఇంట్లో ఉండే పరిస్థితి లేక వాగులో కొట్టుకుపోతారని భయంతో అధికారులు వారిని పునరావాస కేంద్రాలకు తరలించారని వారు ప్రాణభయంతో బిక్కు బిక్కుమంటున్నామన్నారు. కింద పిల్లర్స్ వేసి బ్రిడ్జి పనులు చేపట్టాల్సి ఉండగా కింద 5 తోరలువేసి,రెండు అడుగులు తోరలు ఏర్పాటు చేసి వాటి మీద 12 తూరలు ఏర్పాటు చేసి మళ్లీ 5 అడుగులు నిర్మాణం చేపట్టి దానిమీద రోడ్డు వేయడం చేశారని దీని మూలంగా పైనుండి వచ్చినటువంటి వరద ఆ తూర నుంచి వెళ్లడానికి ఇరుకువై పక్క నుంచి వరద ఇండ్ల మీద పడి పడి పోవడం వలన అక్కడ నివసిస్తున్న ప్రజల ఇళ్లమీదకి వరద కొట్టుకుపోవడం జరిగిందని ఇంకొంత ఎక్కువగా ప్రవహిస్తే ప్రాణ నష్టం కూడా జరిగేదన్నారు.దీనికి పూర్తి బాధ్యత సింగరేణి అధికారులు వహించాలని ఆవేదన వ్యక్తం చేశారు.వీరి వెంట మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి,సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్ రావు ,పట్టణ కార్యదర్శి దుగ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు ఎస్ కే సర్వర్ , సొందె కుటుంబరావు, అక్కి నరసింహారావు ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచ్ ఉపాధ్యక్షులు బి వీరస్వామి,సహాయ కార్యదర్శి ఎస్వీ నాయుడు రామంజవరం సర్పంచ్ బాడిశ సతీష్, తదితరులు, వరద బాధిత గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారత దేశ అభివృద్ధికి సైన్స్ అండ్ టెక్నాలజీ కీలకం

**రిజిస్ట్రార్ ఆచార్య ఎం. యాదగిరి.**



**నిజామాబాద్ బ్యూరో,విశాల భారతి:**తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అనే అంశంపై సోమవారం జాతీయ అవగాహన సదస్సు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్టర్ ఆచార్య ఎం యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ భారతదేశ అభివృద్ధి లో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ కీలకమని పేర్కొన్నారు. భారతదేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధికి నూతన వినూతన ఆవిష్కరణలు ప్రధాన భూమిక పోషిస్తాయని పేర్కొన్నారు. దానికి యువ విద్యార్థి మేధావులు ముందుకు వచ్చి పరిశోధనలు కొనసాగించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఆర్థికంగా సహకరించడానికి డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలు ముందు కోస్తున్న అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటె లెక్చువల్ ప్రాపర్టీ అంశంపై తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రాజెక్టు సైంటిస్ట్ డా. రాధిక వంగాల ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, పేటెంట్స్, కాఫీ రైట్స్ విద్యార్థులు ఎట్లా సాధించాలో వివరంగా తెలియజేశారు. కొత్త కొత్త ఆవిష్కరణలతో భారత దేశ విజ్ఞాన శాస్త్రాన్ని ఎలా ముందుకు తీసుకుపోవాలని అంశం మీద సుదీర్ఘంగా సమగ్రంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన డా. శాంతా కుమారి ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ విషయంలో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ యొక్క పాత్ర పై అవగాహన కల్పించారు. ఈ సమావేశాన్ని తెలంగాణ విశ్వ విద్యాలయం ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ సెల్ డైరెక్టర్ డా" వి.వాసం చంద్ర శేఖర్ సమన్వయం చేశారు. ఫార్మాస్టికల్ కెమిస్ట్రీ విభాగ అధ్యాపకులు డా.శిరీష బోయపాటి, డా. మవురపు సత్యనారాయణ, డా. ప్రసన్న శీలా, అధ్యాపకులు డా.రామేశ్వ రరెడ్డి, రమ్యశ్రీ, నరసయ్య, డా.అపర్ణ పాల్గొని పలు అంశాల పట్ల విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసినారు. అధిక సంఖ్యలో ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థినే విద్యార్థులు ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఉపయోగాలతోపాటు నూతన ప్రాజెక్టుల ఆవశ్యకతను, ప్రాజెక్టులు పొందే మార్గాలను ప్రాజెక్టులకు అయ్యే ఖర్చులను సాంక్షన్ చేసే సంస్థల వివరాలను తెలుసుకున్నారు.

## విశ్వరూప మహాసభ సన్నాహక సభను జయప్రదం చేయాలి

**ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కో కన్వీనర్ గ్యార సురేష్.**



**షాద్ నగర్ విశాలభారతి:**ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2న మహేశ్వరంలో తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభ సన్నాహక సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ గ్యార సురేష్ మాదిగ పిలుపునిచ్చారు.సోమవారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు చిర్ర శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కోకన్వీనర్ గ్యార సురేష్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ సాధనే ఏకైక లక్ష్యంతో ఆవిర్భవించిన ఎమ్మార్పీఎస్ దాన్ని సాధించే వరకూ విశ్రమించకుండా పోరాటం సాగిస్తుందని అన్నారు. ఆగస్టు 2న మహేశ్వరంలో తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభ సన్నాహక సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.
29 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న పోరాటం చివరిదశకు చేరుకున్న సందర్భంగా అందరం సమిష్టిగా పోరాడి వర్గీకరణ సాధించుకుందామన్నారు.పార్లమెంట్ లో వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించేలా విపక్షాలు చొరవ చూపాలని, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ షాద్నగర్ నియోజకవర్గం ఇన్చార్జి పెంటనోళ్ల రవికుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ షాద్నగర్ కో ఇన్చార్జి చెన్నగళ్ళ అశోక్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సంగెం కిష్టయ్య, తగురం రామచంద్రయ్య, అల్వాల యాదయ్య, చిలువేరు చిన్న మల్లయ్య, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి చిర్ర రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- యూనివర్సిటీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎల్బీ రవి.
- రిజిస్ట్రార్ కు వినతి పత్రం అందజేసిన ఔట్సోర్సింగ్ సిబ్బంది.



**నిజామాబాద్ బ్యూరో,విశాల భారతి:**నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీ ఇచ్చారని అవుట్సోర్సింగ్ ఇంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎల్బి రవి పునరుద్ఘటించారు.
ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సురేష్, బికోజి లు మాట్లాడుతూ.. గతంలో ఎన్నికల హామీగా ఈ రాష్ట్ర ప్రభుత్వం నీళ్లు, నిధులు, నియామకాలు అనే పేరు మీద, ఆ నినాదం మీద ఏర్పడ్డ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పదాలు వినపడవద్దని వారికి పూర్తిగా ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పినటువంటి ముఖ్యమంత్రి యూనివర్సిటీలలో పనిచేస్తున్నటు వంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ను కూడా రెగ్యులర్ చేసి మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నాం అన్నారు. యూనివర్సిటీ ప్రారంభం నుండి ఇప్పటివరకు గత 15 సంవత్సరాలకు పైగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్నారు. కొందరు పదవీ విరమణ వయస్సు కు దగ్గరలో ఉన్నారు. ఇంక కొంత మందికి వయస్సు మీద పడుతుంది అయిన ఎలాంటి ఉద్యోగ భద్రత లేదు. యూనివర్సిటీ అభివృద్ధి కోసం యూనివర్సిటీలో ఎన్నో కొత్త కోర్సులు వచ్చిన వాటి అభివృద్ధి కోసం నిరంతరం ఔట్సోర్సింగ్ ఉద్యోగులే కీలకంగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు . అలాంటి ఔట్సో ర్సింగ్ ఉద్యోగులకు కనీస భద్రత లేదని చాలీచాలని జీతాలతో కాలం వెళ్లదీస్తున్నటువంటి పరిస్థితి ఉందని అన్నారు . మార్కెట్లో నిత్యవసర ధరలు, స్కూల్ ఫీజులు, తదితర రేట్లు అన్ని కూడా పెరుగుతున్నప్పటికీ కూడా ఉద్యోగ స్తులు వేతనాలు మాత్రం పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం యూనివర్సిటీలో పనిచేస్తున్నటువంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఉద్యోగస్తులకు చట్టబద్ధత కల్పించాలని ఉద్యోగం చేస్తూ చనిపోయిన వారి కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, చనిపోయిన ఉద్యోగి కుటుంబానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం సుప్రీం కోర్టు తీర్పు ను అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో అవుట్సోర్సిం గ్, కాంట్రాక్ట్ వ్యవస్థలు అనే పదాలు లేకుండా చేస్తానని, అందరికీ ఉద్యోగ భద్రత కల్పిస్తానని చెప్పినటువంటి వాటిని నిజం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ రిజిస్ట్రార్ యాదగిరి కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం రిజిస్ట్రార్ చేతుల మీదుగా డిమాండ్ల తో కూడిన వాల్ పోస్టర్స్ ను విడుదల చేశారు. యూనియన్ సభ్యులు రవి, సురేష్ బికోజీ, నరేష్, డా. రవీందర్, రమేష్, శ్రీధర్, గణేష్, దిగంబర్, మమత, శోభరాణి, మౌనిక, వాకుల, పద్మ పాల్గొన్నారు.



## నిబద్ధతతో ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలి

- నల్లగొండ సబ్ డివిజన్ డీఎస్పీగా శ్రీధర్ రెడ్డి
- స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ గా బి.సోమ్ నారాయణ్ సింగ్

**నల్లగొండ,విశాలభారతి:**నిబద్ధతతో ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలని నల్లగొండ యస్.పి అపూర్వరావు ఐపీఎస్ తెలిపారు. నల్లగొండ జిల్లాకు నూతనంగా వచ్చిన డిఎస్పీలు బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ సబ్ డివిజన్ డీఎస్పీగా ఎం.శ్రీధర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీసు అధికారుల బదిలీల్లో భాగంగా ఇక్కడ పనిచేసిన డీఎస్పీ నర్సింహారెడ్డి సైబరాబాద్ క్రైమ్ బ్రాంచ్ కి బదిలీ అయ్యారు. స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీగా సోమనారాయణ సింగ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న డీఎస్పీ మొగిలయ్య రాచకొండ కమిషనరేట్ పరిధిలోని చౌటుప్పల్ ఏసీపీగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు యస్.పి అపూర్వ రావు ఐపిఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. నిబద్ధతతో పనిచేసి ప్రజల మన్ననలు పొందేలా ప్రజల్లో పోలీసు శాఖకు మరింత గౌరవం పెరిగేలా పనిచేయాలని యస్.పి సూచించారు.



## కస్తూర్బ పాఠశాలకు లేడీస్ క్లబ్ చేయూత

**మఠంపల్లి,విశాలభారతి:** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం బక్కమంతుల గూడెం సమీపంలో ఉన్న కస్తూర్బ గాంధీ బాలికల పాఠశాలకు మైహోమ్ సిమెంట్ ప్యాక్టరీ లేడీస్ క్లబ్ సంస్థ కేజీబీవీ కి సోమవారం పాఠశాలకు 30000 రూపాయల విలువగల గేమ్స్ మెటీరియల్ ను విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమం లో మైహోం యూనిట్ హెడ్ ప్రెసిడెంట్ యన్ . శ్రీనివాస్ రావు ,లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ అనురాధ ,క్లబ్ సభ్యులు ,ప్రిన్సిపాల్ వగ్గు విజయకుమారి,ఉపాధ్యాయి నీలు విజయకుమారి,సల్మా,గంగాజల,కాశీలక్ష్మి,ఫర్జానా,పుష్పలతపాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకే ఇవ్వాలి..

- అర్హులైన పేదల ముందే డబల్ బెడ్ రూమ్ డ్రా తీయాలి ..
- పీర్జాదిగూడ నగర తెదేపా పార్టీ అధ్యక్షుడు కూతాడి నర్సింహ..

**మేడిపల్లి,విశాలభారతి:**మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్వతాపూర్ 60 గజాల ప్లాట్లు కోల్పోయిన వారికి ఆ స్థలంలోనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని చెప్పి ఇప్పుడు ఇవ్వకపోవడంతో భాదకారమని పీర్జాదిగూడ నగర తెదేపా పార్టీ అధ్యక్షుడు కూతాడి నర్సింహ మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2007 సంవత్సరంలో బాధితులకు 60 గజాల ప్లాట్లు ఇచ్చి తర్వాత అదే స్థలం లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి మీకే ఇస్తామని చెప్పి ఇప్పుడు అట్టి బాధితులకు ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులు బయట వ్యక్తులకు ఇవ్వడం చాలా బాధాకరమని వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ లక్కీ డ్రా ఎవరైతే అర్హులను గా గుర్తించారో వారి ముందే ఈ లక్కీ డ్రా తీయాలని డిమాండ్ చేశారు. లక్కీ డ్రా తీసిన తర్వాత ఆరు నెలల తర్వాత రెవెన్యూ అధికారులు ఎలాంటి హడావుడి చేయకుండా ఇవ్వడం పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు.




# దొరవారి తిమ్మాపురంను సందర్శించిన ఎమ్మెల్యే శంకర్ నాయక్

**మహబూబాబాద్ ,గూడూర్, విశాల భారతి:** దొరవారి తిమ్మాపురం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఆ గిరిజన గుడెంకి మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ సోమవారం వెళ్లారు.ఈ గూడెంలో కేవలం 25 ఇండ్లు మాత్రమే ఉంటాయి. వీరి జీవన విధానం అంత ప్రకృతి పైననే అమాయక కోయ జాతికి చెందిన ప్రజలు ఒక ఆరుతడి పంటను పండిస్తూ వీరి ప్రధాన వనరుగా జీవణం సాగిస్తుంటారు.దాదాపు వీరికి సరిహద్దు గ్రామాలతో సంబంధాలు ఉండాలంటే దాదాపు 10 కిలోమీటర్ల పరిధి. గూడెంలో ఉన్న వ్యక్తికి ఏ కష్టం వచ్చిన ఆరోగ్య సమస్య వచ్చినా ఎదన్న ప్రమాదం జరిగిన అక్కడకు పోయే లోపే ప్రాణాలు పోతాయి.ఈ గూడెం లో నివసించే వారికి బయటి ప్రజలు పెళ్లి సంబంధాలకు కూడా ముందుకు రారంటే పరిస్థితి ఎంత దుర్భరంగా ఉంటుందో ఆలోచించాలి. ఇలాంటి కోయ గుడానికి పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే శంకర్ నాయక్ అష్ట కష్టాలు పడి ఉదయము తన ప్రయాణాన్ని మొదలు పెడితే అక్కడికి చేరుకునే లోపు మధ్యాహ్నం దాటింది.వారి అభిప్రాయాలు పంచుకొనీ ఇంటింటికీ తిరిగి వారి జీవన శైలిని పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు. ఒక వృద్ధురాలికి అన్నం తినిపించి అందరి మనసును దోచుకున్నారు.వరదల వల్ల ఇబ్బంది పడుతున్న వారికి తక్షణంగా 50 వేల రూపాయల నిత్యావసర వస్తువులకు ఆర్థిక సహాయం చేశారు. ప్రతి ఒక్కరికీ ఇండ్లు ,సీఎం కెసిఆర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేసి రోడ్లు వేపించి గూడెం వాసుల కష్టాలు తీరుస్తానని,తన సీడీఎఫ్ 10 లక్షల నిధులను సీసీ రోడ్డుకి సాంక్షన్ చేశారు. తమ మారుమూల గిరిజన గూడెంకి కొండలు,కొనలు,వాగు,వంకలు చెట్లు పుట్టలు ఇలా అన్ని కష్టాలను ఎదుర్కొని రావడం సంతోషమనీ,చరిత్రలో ఏ పాలకులు,ఏ ఎమ్మెల్యే రాని మా దొరవారి గూడెంకి వచ్చిన ఎమ్మెల్యే శంకర్ నాయక్ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పి కో ఆప్షన్ ఎం.డి. ఖాసీం, ఎంపిపి సుజాత మోతిలాల్, సంధ్య, లక్ష్మణ్ రావు, మన్మోహన్ రెడ్డి, రాజు, కత్తి వెంకన్న, భారాస నాయకులు తదితరులు ఉన్నారు.



# కార్పొరేట్ శక్తుల నుండి మణిపూర్ ను రక్షించండి

**పి.డి.ఎస్.యూ నాయకుల డిమాండ్**

**నిజామాబాద్ బ్యూరో,విశాల భారతి:**కార్పొరేట్ శక్తుల కబంధహస్తాల నుండి మణిపూర్ ను రక్షించాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, నగర ఉపాధ్యక్షురాలు దేవికలు పేర్కొన్నారు. మణిపూర్ లో అమ్మాయిలను అత్యాచారం చేసి అర్దనగ్నంగా ఊరేగింపడాన్నీ, హింసాత్మక ఘటనలను ఖండిస్తూ పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో కోట గల్లీ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ నాయకులు మాట్లాడుతూ..
మణిపూర్ లో అమ్మాయిలను అత్యాచారం చేసి ఊరేగింపడం దుర్మార్గమైన చర్య అని, గత మూడు నెలలుగా హింసాత్మక ఘటనలు జరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దానిని అరికట్టే ప్రయత్నాలు చేయటం లేదని , మణిపూర్ లోని సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పగించడాని గిరిజన ఆదివాసీ ల తెగలకు సంబంధించిన చట్టాలను సవరించే ప్రయత్నాలు చేస్తున్నారని , దేశంలో నిత్యం అమ్మాయిలపై దాడులు అత్యాచారాలు పెరిగిపోతు న్నాయని , హింసాత్మక ఘటనలు జరుగుతున్న దేశ ప్రదాని మాట్లాడకపోవటం సిగ్గు చేటని , వెంటనే రాష్ట్రపతి కలుగజేయు కొని మణిపూర్ లో శాంతియుత వాతావరణన్నీ నెలకొల్పాలని, స్థానిక ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని, ప్రాణనష్టం ఆస్తి నష్టం జరిగినటువంటి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు మనోజ్.నిఖిల్,వంశీ, శ్రీజ,తనుజ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అధికారులని అభినందించిన యస్.పి

**సూర్యాపేట,విశాలభారతి:**సూర్యాపేట జిల్లా పోలీసు అధికారులను యస్.పి రాజేంద్రప్రసాద్ ఐపిఎస్ అభినందించారు. పోలీసు స్వాధీనంలో ఉన్న వాహనాలను గతంలో బహిరంగ వేలం ద్వారా విక్రయించడం జరిగింది. దీనికి సంభందించి జిల్లా పోలీసులకు రాష్ట్ర డిజిపి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీలు రవి, శ్రీనివాస్, మోటార్ ట్రాన్స్పోర్ట్ అధికారి ఆర్ ఐ శ్రీనివాస్, ఎవో సురేష్ బాబు, సీసీ సందీప్ లని యస్.పి రాజేంద్ర ప్రసాద్ అభినందించి బహుమతులు అందజేసారు. జిల్లాలోని పోలీసు స్టేషన్ లలో సంత్సరాలుగా వివిధ కేసుల్లో, నేరాల్లో పోలీసు స్వాధీనంలో ఉండి యజమానులు తీసుకెళ్లకుండా ఉన్న వాహనాలను అన్నింటినీ గుర్తించి కోర్టు ద్వారా అనుమతులు తీసుకుని అంతర్జాలంలో నమోదు చేసి వేలం నిర్వహణకు కృషి చేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు నాగభూషణం, ప్రకాష్, డిసిఆర్ బి సిఐ రాజేష్, సీఐ లు అశోక్ రెడ్డి, రాఘవులు, రామకృష్ణా రెడ్డి, మహేష్ ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పట్ల మధు**

**మహబూబాబాద్ ,నెల్లికుదురు విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నెల్లికుదురు మండలంలోని విద్యార్థులతో మధు మాట్లాడుతూ మండలంలోని చాలా ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిధిలావస్థకు చేరాయన్నారు. మండలంలో మన ఊరు మన బడి కార్యక్రమం అన్ని పాఠశాల వర్తింపజేయాలన్నారు. మండలంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.రాష్ట్రంలో, దేశంలో నిత్యావసర ధరలు పెరుగుతున్న విద్యార్థల మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షుడు అమీర్,నాయకులు వెంకటేష్,మహేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పనిచేయాలి

**గ్రీవేన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించిన యస్.పి**

**నల్లగొండ,విశాలభారతి:**బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని జిల్లా యస్.పి అపూర్వరావు అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# అవినీతికి పరాకాష్ట చెక్ డ్యాం నిర్మాణం

- **నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25లక్షల పరిహారం చెల్లించాలి**
- **సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

**పాల్వంచ,విశాలభారతి :** నాసిరకంగా నిర్మించిన చెక్ డ్యామ్ పై అధికారులు నోరెందుకు మెదపట్లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. ఈ సందర్భంగా సోమవారం మండలం పరిధిలోని నాగారం గ్రామం వద్ద కిన్నెరసాని వాగులో రెండు సంత్సరాలు క్రితం సుమారు 12 కోట్ల 74 లక్షలుతో నిర్మించిన చెక్ డ్యాం ఇటీవల కురిసిన వర్షాలతో వచ్చిన వరద ప్రవాహంతో కొట్టకపోయిన చెక్ డ్యాం,పంట పొలాలను సీపీఐ ప్రతినిధి బృందం పరిశీలించారు. కూనంనేని మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం పర్యవేక్షణ లేకపోవడం అవినీతి పరాకాష్ట వల్లనే చెక్ డ్యాం కొట్టకపోయిందన్నారు.నాసిరకంగా నిర్మించిన చెక్ డ్యాంపై అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి నాణ్యతపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చెక్ డ్యాం కొట్టకపోవటం వలన జరిగిన నష్టానికి అధికారులు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. చెక్ డ్యాం తెగిపోవడంతో సుమారు 40 ఎకరాల పొలాలు కోతకు గురయ్యాయని,నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 లక్షల రూపాయలు బోర్లు, మోటర్లు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు,జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ లింగన్న ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

**సి.పి.ఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వెంకన్న**

**మహబూబాబాద్, విశాల భారతి:** కామ్రేడ్ పూనెం లింగన్న 4వ వర్ధంతి సభను సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ మహబుబాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు కామ్రేడ్ ఎస్.కే బాబు అధ్యక్షతన భట్టు అంజయ్య భవన్లో నిర్వహించారు.ఈ సభలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ కామ్రేడ్ పూనేం లింగన్నను 2019 జూలై 31న గుండాల మండలం రోల్లగడ్డ వద్ద ప్రభుత్వం బూటకపు ఎన్కౌంటర్ చేసిందన్నారు. కామ్రేడ్ లింగన్న చిన్నతనం నుండే విప్లవోద్యమానికి ఆకర్షితుడై ప్రతిఘటన ఉద్యమ దళాలలో చేరి గోదారిలోయ ప్రతి ఘటన ఉద్యమ దళపతిగా,నార్త్ ఈస్ట్ తెలంగాణ కార్యదర్శిగా సి.పి.ఐ (ఎం.ఎల్ )న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఎదిగాడని గుర్తు చేశారు. పేద ప్రజల,ప్రధానంగా ఆదివాసీ ప్రజల హక్కుల కోసం ఉద్యమించాడన్నారు. పాలకవర్గాలు తమ దోపిడీ విధానాలను ఎదుర్కొంటున్నాడని తొలగించుకోవాలని ప్రయత్నంలో భాగంగానే లింగన్న ను హతమార్చి బూటకపు ఎన్కౌంటర్ కట్టుకథలు అల్లారని మండల వెంకన్న ఆరోపించారు. మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలావత్ లింగ్యా,పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. అనసూర్య,తెలబోయిన లక్ష్మయ్య,పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి దేవేందర్ పాల్గొన్నారు.



# రంగారావు ని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే పాయం

**మణుగూరు,విశాల భారతి :** మణుగూరు మండల కేంద్రంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఏరియాలోని ఉద్యోగ విరమణ పొందిన ఈపి ఆపరేటర్ మల్లెమొగ్గల రంగారావుని ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా సోమవారం పినపాక మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి వారిని శాలువతో సత్కరించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి సంస్థలో గత 34 సంవత్సరాలుగా సేవాలందించి అందరి మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోరంట్ల కనకయ్య,సామా శ్రీనివాసరెడ్డి,నిట్ట జీవరత్నం,కటుకురి శ్రీను,జర్పుల జగన్,బత్తుల నవీన్,కారం నాగేంద్రబాబు,తదితరులు పాల్గొన్నారు.



# లింగన్న పోరాట స్ఫూర్తితో ప్రతిఘటన ఉద్యమాలను తీవ్రతరం చేద్దాం

**మహబూబాబాద్ ,బయ్యారం విశాల భారతి:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు అజ్ఞాత అమరుడు కామ్రేడ్ లింగన్న నాలుగో వర్ధంతి బయ్యారం మండలం మిర్యాల పెంటలో నిర్వహించారు.ఈ సందర్భంగా నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ లింగన్న పోరాట చరిత్రను వివరించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా లింగన్న పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పడిగ సురేష్, పొడుగు వెంకన్న, కల్తి పోషాలు, అర్యం భద్రయ్య, ఈసం చంద్రకళ, పొడుగు ముత్తేష్, సనుప కమలాకర్, చింత లక్ష్మి, గుగులోత్ కిషన్, బద్రు తదితరులు పాల్గొన్నారు.



# గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో కమిషనర్ కు సన్మానం

**పలు సమస్యలపై వినతి**

**పాల్వంచ,విశాల భారతి :** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామినీ సోమవారం గ్రీన్ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపాలిటీలో పరిస్థితులను ఆయనకు వివరించి పలు అపరిష్కృత సమస్యలపై వినతి పత్రం అందజేశారు. పలు వార్డుల్లో పిచ్చికుక్కల దాడి నుండి ప్రజలను రక్షించాలని, ఎన్నో ఏండ్లుగా సరైన డంపింగ్ యార్డ్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఆరోగ్యాలకు హానికరంగా మారిన మోనో కార్పస్ మొక్కలను సత్వరమే తొలగించాలని,పాల్వంచ బస్ స్టాండ్ ఏరియాలో నీటి నిల్వ లేకుండా చూడాలని, నిషేధిత చైనా సాల్ట్, అలాగే నిల్వ మాంసాహార విక్రయించే రెస్టారెంట్ , హోటల్స్ పై తరచూ తనిఖీ చేయాలనీ కమిషనర్ నీ గ్రీన్ఎర్త్ సొసైటీ వ్యవస్థాపకులు రమేష్ రాథోడ్ కోరారు.



# వరదలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**నూతనకల్,విశాలభారతి :** భారీ వర్షాలు వరదల కారణంగా రైతాంగం పెద్ద ఎత్తున నష్టపోయారు వారిని వెంటనే ఆదుకోవాలని ఐఎఫ్ టియు జిల్లా ఉపాధ్యక్షులు , సహాయ కార్యదర్శి కునుకుంట్ల సైదులు,దేశోజు మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దంతాలపల్లి సూర్యాపేట రోడ్ పై ధర్నా నిర్వహించారు. వరదల్లో ప్రజలు కొట్టుకపోయి ఎంతోమంది చనిపోయారని అన్నారు. వెంటనే ప్రభుత్వం చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన వరి, పత్తి తదితర పంటలకు ఎకరాకు 25వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షం వరదల కారణంగా సూర్యాపేట జిల్లా లో కొట్టుకుపోయిన రోడ్లను,బ్రిడ్జిలను పునర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఐఎఫ్టియు జిల్లా నాయకులు సామ నర్సిరెడ్డి, పి వై ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి వీరబోయిన రమేష్, పిడిఎస్ యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్,పార్టీ నాయకులు మందడి భూపాల్ రెడ్డి, జటంగి వీరమల్లు,మున్న అశోక్, ముండ్ల మల్లయ్య, పరాల సంతు,చీమల సోమయ్య , ఏర్పుల గంగయ్య, కూసు వెంకటయ్య, గడ్డం పాపయ్య, పెద్దింటి అశోక్ రెడ్డి, పులుసు రాములు, ఉప్పుల మణికుమార్, పులుసు రాములు, పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేని సన్మానించి వీఆర్ఏ లు

**చిట్యాల ,విశాలభారతి:** వీఆర్ఎలని బిఆర్ఎస్ ప్రభుత్వం క్రమబద్ధీకరించడాన్ని హర్షిస్తూ కృతజ్ఞతగా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి చిట్యాల విచ్చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యని సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ శ్రమను గుర్తించి రాష్ట్రంలో ఉన్న 22వేలమంది విఆర్ఏ లని క్రమబద్ధీకరించి వివిధ శాఖల్లో సర్దుబాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతున్నా మని వీఆర్ఏలను క్రమబద్ధీకరించి వీఆర్ఏల జీవితాలలో వెలుగులు నింపారని ముఖ్యమంత్రి కేసీఆర్ కి వీఆర్ఏల కుటుంబాలు జీవితాంతం రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు శ్రవణ్, రమేష్, యాదయ్య, పారిజాత, నజీర్, ఊర్మిళ, మంజుల, రజిత, మాధవి, జానీ, ఈశ్వర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.





# బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల, విశాలభారతి;** బడుగు బలహీన వర్గాల సంక్షేమ ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల కు చెందిన లబ్ధిదారుల కు చెందిన 45 మందికి మంజూరైన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులని,52 మందికి 17లక్షల 59వేల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ప్రతిపక్ష పార్టీలు అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నాయని అన్నారు. గతంలో పాలించిన పాలకులు అభివృద్ధిని మరిచారని అధికారం లేకపోయేసరికి అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు.ఉదయసముద్రం,పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాలువల నిర్మాణాల ను గత ప్రభుత్వాలు మరిచాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ ధరలు పెంచి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని కరెంటు కి మీటర్లు పెట్టే గత్యంతరం బిజెపి ప్రభుత్వం కి ఏర్పడిందని అన్నారు. చిట్యాల మున్సిపాలిటీని ఇప్పటివరకు 30 కోట్లతో అభివృద్ధి చేశామని ఇంకా కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ ప్రక్రియని త్వరలో పూర్తి చేయాలని ఎమ్మార్వో ని ఆదేశించడం జరిగింది. అనంతరం ఉరుమడ్ల గ్రామంలోని 14 మంది లబ్ధిదారులకు ప్రభుత్వ ఇళ్ల స్థలాల పట్టాలను అందజేశారు.

ఈకార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్, జెడ్పీటీసీ సుంకరి దనమ్మ యాదగిరి, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మర్ల అలివేలు రాంరెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, డిప్యూటీ తహసీల్దార్ రాగ్యానాయక్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, పందిరి గీత రమేష్,సిలివేరు మౌనిక శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ 70 సీట్లలో విజయం సాధిస్తుంది

**ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

**వాజేడు విశాల భారతి:** భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే పొదెం వీరయ్య సోమవారం వాజేడు మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని ఇప్పగూడెం చీకుపల్లి వాజేడు గ్రామాలలోని వరద బాధిత కుటుంబాలను పరామర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఇప్పగూడెం గ్రామ ప్రజలు తరచుగా గోదావరి వరదలు వచ్చినప్పుడు ఇప్పగూడెం గ్రామం ముంపుకు గురవుతుందని వేరే ప్రదేశంలో ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు మంజూరు చేయాలని అక్కడి ప్రజలు కోరారు. ప్రజలు వరదల సమయంలో ఎన్ని ఇబ్బందులు పడిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారి సమస్య పరిష్కారం కోసం కనీస నిధులు మంజూరు చేయడం లేదని ఎమ్మెల్యే పోదేం వీరయ్య అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేమని కేసీఆర్ పని అయిపోయిందని, రాబోయే ఎన్నికల్లో 70 సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుర్గాప్రసాద్ వాజేడు సర్పంచ్ తల్లడి ఆదినారాయణ పుణ్యం రాంబాబు బొల్లె డేనార్జన్ వత్సవాయి జగన్నాథ రాజు మురారి దాసరి సత్యనారాయణ ధనిశెట్టి రాంబాబు షాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ వసతి గృహాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి



జిల్లా కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, విశాల భారతి:** సంక్షేమ వసతి గృహాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం ఐడిఓసి లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వసతి గృహాల నిర్వహణపై జిల్లాలోని అన్ని సంక్షేమ శాఖ, వైద్యాధికారులు విద్యుత్ శాఖ ,మిషన్ భగీరథ అధికారులుతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు సంక్షేమ అధికారులు కిందిస్థాయి సిబ్బందితో గూగుల్ మీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

ప్రధానంగా హాస్టల్స్ లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని వంట నిర్వాహణపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి చేతులు శుభ్రపరుచుకునే విధానాన్ని తెలియపరుస్తూ పరిశీలించాలన్నారు. పరిశుభ్రత ప్రధాన కారణమని అపరిశుభ్రత వలన ఈగలు దోమలు పలు రోగాలకు దారి తీస్తాయన్నారు. విద్యార్థులకు కండ్ల కలక వస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని శుభ్రత పాటిస్తూ తగ్గించుకోవచ్చు నన్న విషయాన్ని పిల్లలకు చెప్పాలని వైద్యులతో చెప్పించి భరోసా కల్పించాలన్నారు. వంట నిర్వహణకు మిషన్ భగీరథ నీటిని వినియోగించాలన్నారు. త్రాగునీటిని కూడా కాచి వడపోసిన నీటిని త్రాగాలని తెలియజెప్పాలన్నారు. ప్రతి వసతి గృహంలో కళ్ళకలక కు తీసుకోవలసిన జాగ్రత్తలు చేతులు కడగటం వల్ల కలిగే ప్రయోజనంతో పాటు అత్యవసరమైన అధికారుల సెల్ నెంబర్లు విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ప్రదర్శింప చేయాలన్నారు.

వారంలోగా వైద్య శిబిరాలు ప్రతి వసతి గృహంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేస్తూ ప్రధానంగా సమస్యలు ఉన్నచోట తక్షణం నిర్వహించాల్సిందిగా వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ సరఫరా లేని చోట పునరుద్ధరించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు స్వచ్ఛ గురుకులం స్వచ్ఛ సంక్షేమం ఆరోగ్యమే మహాభాగ్యం పచ్చదనం పరిశుభ్రత వంటి నినాదాలతో ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

పరిసరాల పరిశుభ్రత కూడా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జెడ్పి సీఈవో రమాదేవి, డి ఆర్ డి ఓ సన్యాసయ్యా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజు డీఈవో రామారావు జిల్లా పంచాయతీ అధికారి నర్మద గురుకులాలు కేజీబీవీ జ్యోతిరావు పూలే ఆర్ సి ఓ లు ప్రత్యూష విజయ కుమారి అనిత విద్యుత్ శాఖ అధికారులు సునీత దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం ముందు

# గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా

**వలిగొండ, విశాల భారతి :** వలిగొండ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయంను ముట్టడించి అధికారులకు వారి సమస్యలకు వివరించారు. కార్మికుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కార్యాలయ సూపర్డెంట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు వడ్డెబోయిన వెంకటేశం ,కొండే నరసింహ, సూరారం, మధు ,పోలేపాక రాజు, లలిత, సుకన్య ,కౌసల్య లింగమ్మ, అందాలు, లక్ష్మమ్మ నరసమ్మ లింగం మూర్తి ఉప్పలయ్య శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్యాక్ లగ్ థియరీ పరీక్షలకు

# షెడ్యూల్ విడుదల

**నిజామాబాద్, విశాల భారతి:** నిజామాబాదు జిల్లా డిచ్పల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో బిఈడి 4వ సెమిస్టర్ రెగ్యులర్ 1,2, 3,4వ సెమిస్టర్ (2019,2020,2021, 2022 బ్యాచ్ ల)బ్యాక్ లగ్ థియరీ పరీక్షలకు సంబంధించిన పరీక్ష ఫీజు చెల్లించడానికి ఆగస్టు 3వ తేదీ వరకు గడవు ఉందని , 4వ తేదీ వరకు 100 రూపాయల అపరాధ రుసుముతో ఫీజు చెల్లించుకోవచ్చు అని పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ అరుణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సి ఓ ఈ పేర్కొన్నారు. పూర్తి వివరాలకు తెలంగాణ యూనివర్సిటీ వెబ్ సైట్ www.telanganauniversity.ac.in ని సంప్రదించాలని సూచించారు.



# కాంగ్రెస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం అందించిన దనసరి సూర్య



**మణుగూరు, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలో నివసిస్తున్న ముక్కెర లక్ష్మణ ్ మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఏళ్ల తరబడి కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తన స్వంత కుటుంబ సభ్యుల వలె సేవలు చేస్తూ,కాంగ్రెస్ పార్టీ జెండా పట్టి రోడ్లపై నినాదాలు చేస్తూ తిరిగి,స్థంబాలకు కాంగ్రెస్ జెండాలు కట్టి కొన్ని ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కి ఎనలేని కృషి చేసారు. ఇటీవల కురిసిన వర్షాలకు తన ఇంటి గోడలు కూలిపోయి, ఇళ్ళు కూడా రేపో మాపో కూలిపోయేలా ఉంది.కాంగ్రెస్ పార్టీ ఆ వీరాభిమాని గురించి స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ యువజన కార్యదర్శి దనసరి సూర్య తన ఇంటికి వెళ్లి తనను పరామర్శించి, తన ఇంటి పరిస్థితిని పరిశీలించి చలించిన హృదయంతో వెంటనే ఖర్చుల నిమిత్తం తన వంతు ఆర్థిక సహాయం అందించారు.అలాగే తన ఇంటికి రేకులు వేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ మహిళా అధ్యక్షురాలు బోగినేని వరలక్ష్మి, మణుగూరు మండల యువజన నాయకులు రాసమళ్ళ నాగరాజు, సూర్యన్న ప్రచార కర్త చందా వరప్రసాద్, కట్టం సాయి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**-బీఎస్పీ నియోజకవర్గ కోశాధికారి గోపనిభీమయ్య.**




**షాద్ నగర్,విశాలభారతి:** గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న పారిశుద్ధ కార్మికులకు కనీసవేతనం చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని నియోజవర్గ బీఎస్పీ కోశాధికారి గోపని భీమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారంకేశంపేట మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు బీఎస్పీ మండల కన్వీనర్ దోమ హరికుమార్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12,751 గ్రామాలలో 50 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని, 11వ పిఆర్సి ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం 19 వేల రూపాయలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.జీవో ఎంఎస్ నెంబర్ 60 ప్రకారం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు కేటగిరీల వారిగా వేతనాలు చెల్లించి, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాదభీమా, గ్రాట్యూటీ, గుర్తింపు కార్డులు తక్షణమే వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన పరిశుద్ధ కార్మికుల కుటుంబానికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శ అబ్బి జగన్, సీనియర్ నాయకులు సొంటె శ్రీనివాస్, వేముల్ నర్వ గ్రామఅధ్యక్షులు చిర్ర ప్రభు, కాకునూరు సెక్టార్ అధ్యక్షులు నరేష్, కాకునూరు బూతు అధ్యక్షులు మల్లేష్, చంద్రయ్య, వేములనర్వ బూతు అధ్యక్షుడు చింతగూడెం సురేష్, మల్లేష్, ఆర్. ప్రశాంత్, డి.మల్లేష్, ఏ.మల్లేష్, నరేష్, సొంటెమల్లేష్, డి.శివరాజు, లడ్డు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలను చూసి బహుజనులు మోసపోవద్దు

వలిగొండ విశాల భారతి: బహుజనులారా ప్రభుత్వం ఇచ్చే పథకాలకు మోసపోవద్దని బహుజన సమాజ్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం మాట్లాడుతూ మాయ మాటలు చెబుతూ దళిత బహుజనులను మోసం చేస్తున్నదని కానీ దళిత బహుజనులు మోసపోయే రోజులు లేవని రావని ఆయన అన్నారు.బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే బహుజన సమాజ్ పార్టీ తోనే సాధ్యపడుతుందని మనమంతా ఒక్కసారి బహుజన సమాజ్ పార్టీని గెలిపించుకుందామని శ్రీకాంత్ అన్నారు.



# గౌడ జనాక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా కారింగుల శ్రీనివాస్ గౌడ్

**మోతె ,విశాల భారతి:** గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టు విజయ్ కుమార్ గౌడ్ సమక్షంలో కమిటీ సభ్యుల అందరి సమీక్షతో సోమవారం మోతె మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామానికి చెందిన కారింగుల శ్రీనివాస్ గౌడ్ ని జిల్లా అధ్యక్షునిగా హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ గౌడుల కొరకు నిరంతరము ఎక్కడ సమస్యలు ఉన్న తన వంతు కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చౌగాని శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి విజయ్ కుమార్ గౌడ్, జిల్లా కార్యదర్శి అయితగాని జగన్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సోమన్న గౌడ్,శిగా జానయ్య గౌడ్, కోశాధికారిగా తోనూకునూరి అశోక్ గౌడ్, మండల అధ్యక్షులు మామిడి సీతారాములు గౌడ్,ప్రధాన కార్యదర్శి కేసగాని వెంకన్న గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎలికట్టే అజయ్ కుమార్ గౌడ్ కి, జిల్లా సభ్యుల బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

- కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్
- మృతుని కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సహాయం



**షాద్ నగర్,విశాలభారతి:** రోడ్డు ప్రమాదంలో గత రెండు నెలల క్రితం మృతి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మాజీ వార్డు సభ్యుల పోగుల జంగయ్య కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం తొమ్మిదిరేకుల గ్రామంలో మృతుని భార్యకు రెండు లక్షల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఎంపీపీ రవీందర్ యాదవ్ లక్ష రూపాయలు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్ ఇరవై వేలు, వార్డు సభ్యులు యాదగిరి ఇరవై వేలు, గ్రామ సర్పంచ్ సావిత్రి బాలరాజు గౌడ్ 15వేలు, ఉపసర్పంచ్ రాంరెడ్డి 10వేలు, ఎంపిటిసి యాదగిరి 10వేలు, నాగిళ్ళ రాములు 10వేలు, శ్రీనివాస్ గౌడ్ 5వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జగదీశ్వర్ గౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, పర్వత్ రెడ్డి, నాయకులు గోష్కు ఆంజనేయులు, నర్సింలు, దర్శన్, నరసింహులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 'బ్రో' విజయోత్సవ సభ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ మొదటిసారి కలిసి నటించిన చిత్రం 'బ్రో'. జీ స్టూడియోస్ తో కలిసి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టి.జి. విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రానికి సముద్రఖని దర్శకత్వం వహించారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించిన ఈ సినిమాలో కేతిక శర్మ, ప్రియా ప్రకాష్ వారియర్ ముఖ్య పాత్రలు పోషించారు. ఎస్.థమన్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రం జూలై 28న విడుదలై విశేష ఆదరణ పొందుతోంది. 'వకీల్ సాబ్', 'భీమ్లా నాయక్' వంటి విజయవంతమైన చిత్రాల తర్వాత పవన్ కళ్యాణ్ నటించిన 'బ్రో' భారీ వసూళ్లతో దూసుకుపోతూ హ్యాట్రిక్ విజయాన్ని అందించింది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకలో చిత్ర బృందంతో పాటు సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. హీరో సాయి ధరమ్ తేజ్ మాట్లాడుతూ.. "జీ స్టూడియోస్ తో కలిసి ఇది నాకు మూడో సినిమా. చాలా సంతోషంగా ఉంది. ఇక ఈ సినిమాలో మా మావయ్య పవన్ కళ్యాణ్ గారితో కలిసి నటించే అవకాశం ఇచ్చిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి కృతజ్ఞతలు. సముద్రఖని గారి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆయన తన ప్రయాణాన్ని చిన్నగా మొదలుపెట్టి, అంచెలంచెలుగా ఎదుగుతూ పవన్ కళ్యాణ్ గారిని డైరెక్ట్ చేసే స్థాయికి వచ్చారు. ముందుముందు మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నాను. థమన్ నేపథ్య సంగీతంతో కట్టిపడేసాడు. కళ్యాణ్ మావయ్య గురించి, త్రివిక్రమ్ గారి గురించి మాట్లాడే అంత అర్హత నాకు లేదు. త్రివిక్రమ్ గారి గురించి ఎంత చెప్పినా తక్కువే. త్రివిక్రమ్ గారు నన్ను నమ్మి, నేను పూర్తిగా కోలుకునే వరకు సముద్రఖని గారిని వెయిట్ చేయించారు. బ్రో చిత్రాన్ని బ్లాక్ బస్టర్ చేసిన ప్రేక్షకులు అందరికీ కృతజ్ఞతలు" అన్నారు. నిర్మాత టి.జి. విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. "పవన్ కళ్యాణ్ గారు, సాయి ధరమ్ తేజ్ గారి కలయికలో మా 25 వ సినిమా చేయడం సంతోషంగా ఉంది. అనుకున్న సమయానికి సినిమాని పూర్తి చేయడానికి ప్రధాన కారణం సముద్రఖని గారు. ఇంత మంచి సినిమాని, త్రివిక్రమ్ గారు తన సంభాషణలతో ప్రేక్షకుల హృదయాల్లోకి తీసుకెళ్లారు. పవన్ కళ్యాణ్ గారి అభిమానులతో పాటు, కుటుంబ ప్రేక్షకులు మెచ్చే చిత్రమిది. మామూలుగా నాకు సినిమా చూసేటప్పుడు ఫోన్ చూసే అలవాటు ఉంటుంది. అలాంటిది ఈ సినిమా చూసేటప్పుడు ఒక్కసారి కూడా ఫోన్ చూడలేదు. డిస్ట్రిబ్యూటర్స్ అందరూ ఎంతో సంతోషంగా ఉన్నారు" అన్నారు. దర్శకుడు సముద్రఖని మాట్లాడుతూ.. "మేమందరం కలిసి ఒక మంచి సినిమాని మీ ముందుకు తీసుకొచ్చాము. అందరూ ఈ సినిమా గురించి ఇంత గొప్పగా మాట్లాడటం, ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన రావడం సంతోషంగా ఉంది" అన్నారు.



# 'డబుల్ ఇస్మార్ట్' ఫస్ట్ షెడ్యూల్ పూర్తి

ఉస్తాద్ రామ్ పోతినేని మరియు సంచలన దర్శకుడు పూరీ జగన్నాథ్ యొక్క క్రేజీ ఇండియన్ ప్రాజెక్ట్ డబుల్ ఇస్మార్ట్ యాక్షన్‌ప్యాక్డ్ ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ ను ముంబైలో విజయవంతంగా పూర్తి చేసుకుంది. టీమ్ త్వరలో మరో క్రేజీ షూట్ ను ప్రారంభించనుంది. రామ్ తో పాటు పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్న బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కూడా తొలి షెడ్యూల్ లో పాల్గొన్నారు. ఇటీవల అతని పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన బిగ్ బుల్ ఫస్ట్ లుక్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది . "మా ఫస్ట్ యాక్షన్‌ప్యాక్ షెడ్యూల్ విజయవంతంగా పూర్తయింది మరియు ఇప్పుడు మరో క్రేజీ షూటింగ్ కోసం భారతదేశం నుండి బయలుదేరడానికి సమయం ఆసన్నమైంది. #డబుల్‌ఇస్మార్ట్ థియేటర్స్ లో మార్చి 8, 2024" అని నిర్మాత ఛార్మీ ట్వీట్ చేసారు, రామ్ తో పాటు ఆమె సెల్ఫీని కూడా షేర్ చేశాడు. రామ్, పూరీల డెడ్లీ కాంబినేషన్ లో బ్లాక్‌బస్టర్ అయిన ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్ అయిన డబుల్ ఇస్మార్ట్, పూరి కనెక్ట్స్ బ్యానర్ పై పూరి జగన్నాధ్ మరియు ఛార్మి కౌర్ నిర్మిస్తున్నారు. విషు రెడ్డి సీఈవో. పూరి జగన్నాథ్ పెద్ద స్పాన్ ఉన్న కథను రాశారు మరియు అతను ప్రధాన నటీనటులను పూర్తిగా స్టైలిష్ గా చూపించనున్నారు. డబుల్ ఇస్మార్ట్ లో రామ్ స్టైలిష్ బెస్ట్ లుక్ లో కనిపిస్తున్నారు.



# చంద్రముఖి 2 ఫస్ట్ లుక్

స్టార్ కొరియోగ్రాఫర్, డైరెక్టర్, యాక్టర్ రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ 'చంద్రముఖి 2'. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. భారీ బడ్జెట్ చిత్రాలతో పాటు కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను అందిస్తూ తమదైన గుర్తింపు సంపాదించుకున్న అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సీనియర్ డైరెక్టర్ పి.వాసు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. హారర్ జోనర్‌లో సరికొత్త సెన్సేషన్‌ను క్రియేట్ చేసిన చంద్రముఖి చిత్రానికి కొనసాగింపుగా ఇప్పుడు 'చంద్రముఖి 2' సినిమాను రూపొందిస్తున్నారు. రాఘవ లారెన్స్ ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఫస్ట్ లుక్ ను గమనిస్తే... రాజు వేషంలో రాఘవ లారెన్స్ కనిపిస్తున్నారు. ఆ లుక్ లో పొగరు, రాజసంతో పాటు క్రూరత్వం కూడా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. లుక్‌లోనే ఈ రేంజ్ ఉంటే సినిమాలో లారెన్స్ ఎలా తనదైన నటనతో ఆకట్టుకుంటారనేది అందరిలోనూ ఆసక్తిని రేపుతోన్న అంశం. 2005లో పి.వాసు దర్శకత్వంలో రూపొందిన 'చంద్రముఖి' సినిమా ఎంత పెద్ద బ్లాక్ బస్టర్ హిట్ అయ్యిందో అందరికీ తెలిసిందే. దానికి సీక్వెల్‌గా 'చంద్రముఖి 2' రానుంది. భారీ బడ్జెట్ తో లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్ నిర్మిస్తోన్న 'చంద్రముఖి 2' చిత్రాన్ని వినాయక చవితి సందర్భంగా విడుదల చేస్తున్నారు.

# 'గాండీవధారి అర్జున' నుంచి మెలోడీ సాంగ్ విడుదల



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తోన్న హై వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'. స్టైలిష్ ఫిల్మ్ మేకర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. సాక్షి వైద్య హీరోయిన్. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఆగస్ట్ 25న భారీ రేంజ్‌లో విడుదల చేస్తున్నారు నిర్మాతలు. రీసెంట్‌గా 'గాండీవధారి అర్జున' సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేయగా..అప్పటికే ఉన్న అంచనాలను ఇది రెట్టింపు చేసింది. తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి 'నీ జతై...' అనే రొమాంటిక్ సాంగ్‌ను విడుదల చేశారు. వరుణ్ తేజ్, సాక్షి వైద్యల మధ్య సాగే పాట ఇది. మిక్కీ జె.మేయర్ సంగీత సారథ్యంలో వస్తోన్న 'గాండీవధారి అర్జున' చిత్రంలో నీ జతై.. మెలోడీ సాంగ్‌ను ఎల్వ్యా, నకుల్ అభయంకర్ పాడారు. పాట విన సొంపుగా ఉంది. కచ్చితంగా ఈ సీజన్‌లో ఇది ట్రెండింగ్ సాంగ్ అవుతుందని అందరూ అంటున్నారు. సరికొత్త యాక్షన్ సీక్వెన్సులతో ఇన్‌టెన్స్ యూనిక్ స్టోరీ లైన్‌తో సినిమా అందరినీ మెప్పించడానికి సిద్ధమవుతోంది. ఇందులో వరుణ్ తేజ్‌తో పాటు సాక్షి వైద్య కూడా స్పెషల్ ఏజెంట్‌గా కనిపించనుంది. సీనియర్ నటుడు నాజర్ ఇందులో కీలక పాత్రలో నటించారు. సినిమాలోని యాక్షన్ సన్నివేశాలు మేజర్ హైలైట్‌గా నిలవనున్నాయి. ఇప్పటి వరకు చూడని సరికొత్త లుక్‌లో వరుణ్ తేజ్ కనిపించబోతున్నారు.

# ఆగస్ట్ 2న 'డేంజర్ పిల్ల' లిరికల్ సాంగ్..

హీరోయిన్ శ్రీలీలను చూసి హీరో నితిన్ 'డేంజర్ పిల్ల..' అని అంటున్నారు మరి. అసలు నితిన్‌ను అంతలా శ్రీలీల ఎందుకు భయపెట్టిందనే విషయం తెలుసుకోవాలంటే 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. టాలెంటెడ్ యాక్టర్ నితిన్ కథానాయకుడిగా రూపొందుతోన్న చిత్రం 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మేన్'. లైన్. రైటర్ డైరెక్టర్ వక్కంతం వంశీ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే 60 శాతానికి పైగా చిత్రీకరణను పూర్తి చేసుకున్న ఈ మూవీ డిసెంబర్ 23న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ కానుంది. ఆగస్ట్ 2న ఈ సినిమా నుంచి 'డేంజర్ పిల్ల...' అనే లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేస్తున్నారు. ఈ సాంగ్‌కు సంబంధించిన ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. మ్యూజికల్ జీనియస్ హారీష్ జైరాజ్ సంగీతం అందిస్తోన్న ఈ మూవీలోని 'డేంజర్ పిల్ల..' సాంగ్‌ను కృష్ణకాంత్ రాయగా, అర్మాన్ మాలిక్ ఆలపించారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. నితిన్ ఇప్పటి వరకు చేయనటువంటి పాత్రలో ఆకట్టుకోబోతున్నారని, కచ్చితంగా ఆయన అభిమానులనే కాదు, ప్రేక్షకులను కూడా నితిన్ తన బ్రిలియంట్ పెర్ఫామెన్స్‌తో మెప్పించనున్నారు.



# శ్రీలీల మరో పల్సర్ బైక్ డాన్స్

నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం అనిల్ రావిపూడి దర్శకత్వం లో 'భగవంత్ కేసరి' సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమాలో హీరోయిన్ గా కాజల్ అగ్వాల్ నటిస్తుండగా, బాలయ్య కూతురు పాత్రలో శ్రీలీల కనిపించబోతుందట. శ్రీలీల పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని... ముందుగా అనుకున్నదాని కంటే కూడా ఆ తర్వాత స్క్రిప్ట్ మార్క్ ఆమె పాత్ర నిడివి పెంచారని తెలుస్తోంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీ లో జరుగుతున్న ఈ సినిమా షూటింగ్ ను త్వరలో ముగియబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇక ఈ సినిమా లో శ్రీలీల మాస్ డాన్స్ చేయబోతున్నట్లుగా తెలుస్తోంది. ఆమె గత చిత్రం ధమాకా లో రవితేజ తో కలిసి పలు పాటల్లో మాస్ డాన్స్ తో అలరించింది. ముఖ్యంగా పల్సర్ బైక్ పాటలో రవితేజ ను డామినేట్ చేసినట్లుగా డాన్స్ చేసిందనే టాక్ వినిపించింది. 'భగవంత్ కేసరి' సినిమా కోసం కూడా ఒక మాస్ సాంగ్ లో శ్రీలీల కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఆ పాటలో బాలకృష్ణ మరియు కాజల్ అగర్వాల్ కూడా కనిపించబోతున్నారు. వారిద్దరిని డామినేట్ చేసే విధంగా శ్రీలీల డాన్స్ ఉండటం ఖాయం అంటూ ఆమె అభిమానులు సోషల్ మీడియాలో చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మాస్ డాన్స్ లతో అదరగొట్టే శ్రీలీల మరోసారి భగవంత్ కేసరి సినిమాలోని పాటతో కన్నుల విందు చేయడం ఖాయంగా కనిపిస్తుంది. ఆకట్టుకునే అందం తో పాటు డాన్స్ లో మంచి ప్రతిభ కారణంగా వరుస సినిమాల్లో ఛాన్స్ లు దక్కించుకుంటున్న శ్రీలీల బాలయ్య కూతురు గా మరింత మంది ప్రేక్షకులకు చేరువ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.